జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 233 విశాఖపట్నం | సోమవారం 10 మే 2021 | 8 పేజీలు | వెల : 5.00



## తల్లి ప్రేమకు సమానమైనది ఏదీ లేదు:జగన్

అమరావతి,మే 09, ప్రజాపాలన ప్రతినిధి: అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తల్లి ప్రేమకు సమానమైనది ఏదీ లేదని ఆయన ట్వీట్ చేశారు. "అమ్మ ఇచ్చే ప్రోత్సాహం, ధైర్యం, స్ఫూర్తి వెలకట్టలేనిది. ప్రేమ, త్యాగం మూర్తీభవించిన మాతృమూర్తులందరికీ వందనాలు" అని సీఎం జగన్ ట్విట్టర్ ద్వారా తెలిపారు.

# మోడి సర్కార్ కే ఊపిరందటం లేదా ?

న్యూఢిల్లీ, మే 09, ప్రజాపాలన ప్రతినిధి:ఇన్ని సంవత్సరాలుగా రాజకీయ క్రీడకు మాత్రమే అలవాటుపడిన నరేంద్రమోడి ప్రభుత్వానికి మొదటిసారి కరోనా వైరస్ రూపంలో అసలైన ప్రత్యర్ధి ఎదుటిపడింది. దాంతో ప్రత్యర్ధి దాడిని తట్టుకోలేక మోడి ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరైపోతోంది. కరోనా వైరస్ అనే ప్రత్యర్ధిని ఎలా ఎదుర్కోవాలో తెలీక గడచిన ఏడాదిగా మోడి సర్కార్ అచేతనమైపోయింది. తాజాగా మోడిపై డైరెక్టు ఎటాక్ చేస్తు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాసిన లేఖ దేశంలో ఇపుడు సంచలనంగా మారింది.కరోనా సెకెండ్ వేవ్ ను ఎదుర్కునే విషయంలో వైద్య నిపుణులు శాస్త్రజ్ఞులు నెలల ముందే హెచ్చరికలు చేసినా కేంద్రం పట్టించుకోలేదంటు దుయ్యబట్టింది. మోడి నిర్లక్ష్యం అలక్ష్యం వల్లే ఇపుడు యావత్ దేశం మూల్యం చెల్లించుకోవాల్సొస్తోందంటు దుమ్ము దులిపేసింది. కేంద్రం వైఫల్యంపై ఒకవైపు డాక్టర్లు మరోవైపు శాస్త్రజ్ఞులు ఇంకోవైపు మామూలు జనాలు బాధితులు చేస్తున్న మాటల దాడులతో మోడికి ఊపిరాడటం లేదు.గడచిన ఏడేళ్ళు బాధ్యత లేకుండా హ్యాపీగా నెట్టుకొచ్చేసిన మోడికి జనాగ్రహం అంటే ఏమిటో ఇపుడు బాగా అర్ధమవుతోంది. ఏ విషయంలో ప్రతిపక్షాలు కేంద్రాన్ని నిలదీసినా మోడి అసలు సమాధానమే చెప్పలేదు. ఎన్ని సమస్యలను ప్రస్తావించినా మోడి ఏరోజు లెక్కచేయలేదు. అదేమంటే అసలు పార్లమెంటుకే హాజరుకారు. రోజుల తరబడి పార్లమెంటుకు హాజరుకానీ ప్రధానమంత్రిగా నరేంద్రమోడి రికార్డులకెక్కారు. మొదటిసారి ప్రతిపక్షాల స్ధానంలో కరోనా వైరస్ అసలైన ప్రతిపక్షంగా అవతరించింది. దాంతో ఏమి చేయాలో అర్ధంకాక చేష్టలుడిగి చూస్తుండిపోతున్నారు. మోడి వైఫల్యాలపై అంతర్జాతీయస్ధాయి మీడియా దుమ్ము దులిపేసింది. వివిధ కారణాలతో జాతీయమీడియా కళ్ళు మూసుకున్నా సోషల్ మీడియా మాత్రం రెచ్చిపోతోంది. తాజాగా



మోడితో సంబంధం లేకుండానే సుప్రింకోర్టు కరోనా వైరస్ కట్టడికి ఏకంగా జాతీయస్ధాయిలో ఓ కమిటిని నియమించిందంటేనే మోడి ఫెయిల్యూర్ ఏ స్ధాయిలో ఉందో అర్ధమైపోతోంది.

## వారిపై కఠిన చర్యలు: డీజీపీ గౌతం సవాంగ్



విజయవాడ,మే 09, ప్రజాపాలన ప్రతినిధి: ప్రతి ఒక్కరూ సామాజిక దూరం, డబుల్ మాస్క్ లాంటి జాగ్రత్తలు పాటించాలని ఏపీ డీజీపీ గౌతం సవాంగ్ తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల్లో సెల్ఫ్ డిసిప్లీన్ ఉందన్నారు. అందరూ నిత్యవసరాల కోసమే బయటకి రావాలని చెప్పారు. కర్ఫ్యూ ఎలా పాటిస్తున్నారో పరిశీలించామన్నారు. కొన్నిరోజులు ఇలాంటి జాగ్రత్తలు పాటించాలన్నారు. కొన్నిరోజుల్లో కోవిడ్ నుంచీ బయటపడుతామన్నారు. బయటకు వచ్చేవారి వాహనాలపై కఠిన చర్యలుంటాయని డీజీపీ గౌతం సవాంగ్ హెచ్చరించారు. రాజకీయాలకు ఇది సమయం కాదు..

తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నోటీసులు జారీ చేయడంపై డీజీపీ స్పందించారు. రాజకీయాలకు ఇది సమయం కాదన్నారు. రాజకీయ పరమైన వదంతులు ఎవరూ తీసుకు రావద్దని హితవు పలికారు. అందరూ బాధ్యతగా కోవిడ్ నుంచీ బయటపడేందుకు ఒక కుటుంబంగా పని చేయాలని డీజీపీ గౌతం సవాంగ్ తెలిపారు.

## రాష్ట్రంలో ఆక్సిజన్ కొరత లేకుండా చర్యలు:ఎ.కె.సింఘాల్



అమరావతి,మే 09, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో ఆక్సిజన్ కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. రెమ్‌డెసివర్‌పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని, హెల్ప్‌లైన్ ద్వారా బాధితులకు అండగా ఉంటున్నామని చెప్పారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... " ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అడ్మిషన్లు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాం. రాష్ట్రంలో 637 హాస్పిటల్స్‌లో కోవిడ్ చికిత్స అందిస్తున్నాం.13,461 ప్రవేట్ హాస్పిటల్స్‌లో రేమ్‌డేసివర్ అందుబాటులో ఉన్నాయి. 104 కాల్ సెంటర్‌కు 16, 905 కాల్స్ వచ్చాయి. ఇప్పటి వరకు 2 లక్షలు 8 వేల మంది కాల్స్ చేశారు.

(మిగతా 2లో..)

## ఢిల్లీలో లాక్‌డౌన్ మరో వారం పొడిగింపు



న్యూఢిల్లీ,మే 09, ప్రజాపాలన ప్రతినిధి: దేశ రాజధాని ఢిల్లీలో లాక్‌డౌన్ మరో వారం రోజుల పాటు పొడిగించారు ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్. ఈసారి ఆంక్షలను మరింత కఠినతరం చేస్తున్నట్లు ప్రకటించారు. మెట్రో సర్వీసులను కూడా రద్దు చేశారు. ఈ నెల 17 ఉదయం 5 గంటల వరకూ లాక్‌డౌన్ విధిస్తున్నట్లు స్పష్టం చేశారు. కొవిడ్ కేసులు కొద్దిగా తగ్గినా.. మధ్యలో వదిలేయకూడదన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఏప్రిల్‌లో మధ్యలో ఢిల్లీలో పాజిటివిటీ రేటు 35 శాతంగా ఉండగా.. ఇప్పుడది 23 శాతానికి వచ్చింది. ఇది కూడా చాలా ఎక్కువే అని, వ్యాప్తిని మరింత అరికట్టాల్సిందేనని డాక్టర్లు చెబుతున్నారు.మొదట్లో చాలా చిన్న లాక్‌డౌన్ అని చెప్పి ప్రారంభించిన ముఖ్యమంత్రి కేజ్రీవాల్.. తప్పనిసరి పరిస్థితుల్లో దానిని పొడిగిస్తూ వెళ్తున్నారు. ఢిల్లీ లాక్‌డౌన్ విధించి ఇది నాలుగో వారం. లాక్‌డౌన్ సమయంలో ఢిల్లీలో ఆరోగ్య సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని, ప్రధానంగా ఆక్సిజన్ కొరత వేధిస్తోందని, అయితే కేంద్ర సాయం వల్ల పరిస్థితి మెరుగుపడిందని కేజ్రీవాల్ చెప్పారు.

## చంద్రబాబువి అన్నీ ఉగ్రవాది లక్షణాలే: మంత్రి



శ్రీకాకుళం,మే 09, ప్రజాపాలన ప్రతినిధి:కోవిడ్ నియంత్రణ కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం పని చేస్తున్నారని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. సీఎం జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సురక్షితంగా ఉందన్నారు. కానీ రాష్ట్ర ప్రజలను అభద్రతా భావంలోకి నెట్టేందుకు ప్రతిపక్షాలు, పచ్చ మీడియా ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. ఎన్440 వైరస్ లేదని శాస్త్రవేత్తలు చెప్పినా భయం సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలకు ధైర్యం చెప్పాల్సిన సమయంలో అబద్ధాలతో వారిని భయభ్రాంతులకు గురి చేస్తారా? అని మంత్రి సీదిరి అప్పలరాజు మండిపడ్డారు. అసలు సీసీఎంబీ డేటాను చంద్రబాబు ఎందుకు పరిగణనలోకి తీసుకోరని ప్రశ్నించారు. ఉగ్రవాదులకు ఉండే లక్షణాలు చంద్రబాబుకు ఉన్నాయని, ఆయనొక రాజకీయ ఉగ్రవాది అని విమర్శలు గుప్పించారు. వ్యాక్సిన్‌ను కేంద్రం.. రాష్ట్రాలకు వాటాగా ఇస్తోందని, ఇప్పటికైనా వ్యాక్సిన్‌పై దుష్ప్రచారం మానుకోవాలని హితవు పలికారు.



# కరోనా విపత్తును సైతం టీడీపీ రాజకీయానికి వాడుకోవడం సిగ్గు చేటు:ప్రభుత్వ విప్.ఉదయభాను



జగ్గయ్యపేట, మే09(ప్రజాపాలన )ఇప్పటి వరకు ఎప్పు డు ప్రపంచం చూడని విపత్తు కరోనా వైరస్ అటు వం టి వైరస్ వల్ల ప్రజలంతా గడగడలాడే పరిస్థితి నెల కొన్న సమయంలో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉం దని పదిహేను ఏళు ్ళ సి.యం పద్నాలుగు ఏళ్ళు ప్రతి పక్ష నేతను అని చెప్పుకునే చంద్రబాబు నాయుడు గారు ఆయన పార్టీ నేతలకు ఇచ్చే అదేశాలు ఇంత దారుణంగా ఉండడం అత్యంతభాద కరమైనవిషయం అని, వ్యాక్సిన్ విషయం లో ఆయనకు అన్ని తెలిసి రాజకీయం మనుగడ కోసం రాష్ట్రంలో పద్దెనిమిదేళ్ల కుర్రోలకు వ్యాక్సిన్ ఇవ్వాలని టీడీపీ నేతలు ఇంట్లో కూర్చుని దీక్షలు చేయడం ప్రజలకు అర్థం కావడం లేదు అని వాళ్ళు అనుకోవడం వాళ్ళ భ్రమ, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కరోనా సమయంలో చేయాల్సినవి అన్ని చేస్తుంది అని, కరోనా వైద్యాని ఆరోగ్య శ్రీ కిం ద కు తీసుకుని వచ్చింది అలాగే ప్రవేటు ఆస్పత్రిలో క రోనా చికిత్స నిమిత్తం దాదాపు 332 కోట్ల రూపా య లు కేటా యించడం జరిగింది అని అలాగే ప్రతి నియో జకవర్గం లో ఐసోలే షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది అని, ఇప్పటికే సరిపడా వ్యాక్సిన్ దిగుమతి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగింది అని భారత్ బయోటేక్ కంపెనీ ఎం.డీ కృష్ణ ఎలాక్ ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ ముద్దాడ రవిచంద్ర ఐ.ఏ.ఎస్.సుమారు 4.08 డోస్ ల వ్యాక్సిన్ కావాలని లే ఖ కూడా రాయడం జరిగింది అని త్వరలో తప్పకుం డా అందరికీ వ్యాక్సిన్ అందివ్వడం జరుగుతుంది ఇ ప్పటికే దేశంలో ఎక్కడా లేని విధంగా ఉచితంగా వ్యా క్సిన్ అం దించే రాష్ట్రం మనదే అని ఈ వాస్త వాలు అని దాచిపెట్టి కేవలం రాజక య లబ్ధి కోసం టీడీపీ వి షం చిమ్ముతూ రాష్ట్ర ప్రజలను భయందోళనకు గురి చేస్తూ రాజకీయ లబ్ధి కోసం పాకులాడే ప్రయత్నం మానుకోవాలని ఇప్పటి వరకు కరోనా విపత్తు రాష్ట్రం లో ఏర్పాడి సంవత్సరం కావస్తోంది అని రాష్ట్రంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోలీసు సి బ్బంది, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఆశా వర్కర్లు లు,వాలంటీర్స్, సచివాలయాల సిబ్బంది ఇ లా అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర ఉద్యోగులు సైతం కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా విధు లు నిర్వహిస్తున్నారు కానీ టీడీపీ అధినేత చంద్రబా బు నాయుడు గానీ లేదా ఆయన పార్టీ నేతలు గానీ ఇంతవరకు ఏ ఒకరు అయిన ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఐసోలేషన్ సెంటర్ కి వచ్చి అక్కడ ఏవిధమైన సౌకర్యాలు కల్పించాలని సూచనలు సలహాలు ఇవ్వ డం గానీ లేదా ప్రజల మధ్య కు వచ్చి వారి సమస్య లు గురించి తెలుసు కోవడానికి ప్రయత్నం చేసారా? కేవలం అధినేత ప్రక్క రాష్ట్రంలో కూర్చుని జూమ్ యాప్ లో కూర్చుని అదేశాలు ఇస్తే ఇక్కడ నాయ కు లు ఇంట్లో కూర్చుని ధర్నా లు చేయడం సిగ్గు చేటు అ ని కరోనా అనేది ప్రపంచానికి వచ్చిన విపత్తు అని దా ని పరిష్కారానికి అందరూ సమిష్టి కృషి చేయాలని అంతేగానీ రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలు, ఆసత్య ప్రచారం చేస్తే ప్రజలలో మరింత చులకన అవుతారు గుర్తుంచుకోండి.

## రాష్ట్రంలో ఆక్సిజన్ కొరత లేకుండా చర్యలు:ఎ.కె.సింఘాల్

(మొదటి పేజీ తరువాయి)

45 ఏళ్లు పైబడిన వారికి వ్యాక్సిన్ అందించాలని నిర్ణయించుకున్నాం.కోవిన్ యాప్‌లో మార్పులు చేయాలని కేంద్రాన్ని కోరాం.. అంగీకరించింది. కోవిడ్ సమయంలో పనిచేసిన వారికి రెగ్యులర్ రిక్రూట్ మెంట్లో ప్రాధాన్యత కల్పిస్తూ జీవో జారీ చేశాం. 15% వెయిటేజ్ ఇవ్వాలని నిర్ణయించాం. చాలా చోట్ల మొదటి వ్యాక్సినేషన్ వేయాలని డిమాండ్ చేస్తున్నారు. జనం ఎక్కువగా ఒకే చోట గుమికూడకుండా చూడాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చామ”న్నారు.

## వ్యాక్సిన్ అవసరం లేదు.. లక్షల డోసులను నిరాకరిస్తున్న రాష్ట్రాలు

వాషింగ్టన్ : పూర్తి భిన్నమైన పరిస్థితి నెలకొన్నది. అక్కడి ఫెడరల్ ప్రభుత్వం పంపిస్తున్న లక్షలాది డోసుల వ్యాక్సిన్లను రాష్ట్రాలు నిరాకరిస్తున్నాయి. యూఎస్‌లో వ్యాక్సిన్లు తీసుకునే వారి సంఖ్య రోజురోజుకూ తగ్గిపోతోంది. మార్చి తర్వాత తొలిసారి అమెరికాలో రోజువారీ వ్యాక్సిన్ డోసుల సంఖ్య 20 లక్షల కంటే దిగువకు రావడం గమనార్హం. ఫెడరల్ ప్రభుత్వం తమకు కేటాయించిన మొత్తం 1,62,680 డోసుల్లో తమకు కేవలం 8 శాతం మాత్రమే చాలని విస్కాన్సిన్ రాష్ట్రం చెప్పిందంటే వ్యాక్సిన్లకు డిమాండ్ ఏమేర పడిపోయిందో అర్థం చేసుకోవచ్చు.అయోవా రాష్ట్రం తమకు 29 శాతం చాలని చెప్పగా, ఇలినాయిస్ 9 శాతం చాలని చెప్పేసింది. ఉత్తర కరోలినా, దక్షిణ కరోలినా, వాషింగ్టన్ స్టేట్, కనెక్టికట్ రాష్ట్రాలు కూడా తమకు అన్ని వ్యాక్సిన్ డోసులు అవసరం లేదని ఫెడరల్ ప్రభుత్వానికి చెబుతున్నాయి. అమెరికాలో కేసులు తగ్గడం, వ్యాక్సిన్లకు డిమాండ్ పడిపోవడంతో ఆ మిగిలిపోయిన వ్యాక్సిన్లను ఇండియాలాంటి దేశాలకు ఇవ్వాలని బైడెన్ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఒత్తిడి పెరిగిపోతోంది.ధనిక దేశాల్లో ఇప్పటి వరకూ 83 శాతం మందికి వ్యాక్సిన్లు వేయగా.. పేద దేశాల్లో మాత్రం కేవలం 0.3 శాతం మందికి మాత్రమే వేశారు. దీనిని బట్టి వ్యాక్సిన్ల విషయంలో ఏ స్థాయిలో అసమానతలు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. అమెరికాలో డిమాండ్ పడిపోవడం అనేది ఊహించిందే అని జాన్స్ హాప్‌కిన్స్ సెంటర్ ఫిజిషియన్ డాక్టర్ అమేష్ అన్నారు. వ్యాక్సిన్ల కోసం చాన్నాళ్లుగా ఎదురుచూస్తున్న వాళ్లకు వాటిని వేసిన తర్వాత వ్యాక్సినేషన్ ప్రక్రియ సవాలుగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వ్యాక్సిన్లంటే ఇప్పటికీ భయపడుతున్న వాళ్లు లేదంటే ఇతర సాకులు చెబుతున్న వాళ్లు ఎక్కువ కావడంతో డిమాండ్ పడిపోయినట్లు తెలిపారు.అయితే న్యూయార్క్ సిటీ, మేరీల్యాండ్, కొలరాడోలాంటి రాష్ట్రాలు మాత్రం ఇప్పటికీ తమకు రావాల్సిన మొత్తం కోటాను అడుగుతున్నాయి. డిమాండ్ పెరగాలంటే వ్యాక్సిన్‌ను ప్రజలకు మరింత చేరువ చేయాలని, అవసరమైతే ప్రతి ఇంటికీ వెళ్లి ఇవ్వాలని డాక్టర్ అమేష్ అన్నారు.

## సొంత నిధులతో “ఉచిత “కరోనా కిట్లు



బెల్లంకొండ,మే 09, ప్రజాపాలన ప్రతినిధి : పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు నంబూరు శంకరరావు తన సొంత నిధులతో నియోజకవర్గంలో హెూమ్ ఐశోలేషన్ లో ఉన్న కరోనా రోగులకు కరోనా కిట్స్ పంపిణీకి శ్రీకారం చుట్టారు అందులో భాగంగా ఆదివారం బెల్లంకొండ గ్రామంలో హెూమ్ ఐశోలేశన్ లో ఉన్న వారికి కరోనా కిట్స్ మాజీ మండల అధ్యక్షులు చెన్నాపరెడ్డి పద్మవెంకటేశ్వరెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు బెల్లంకొండ మాజీ మండల ఉ పాధ్యక్షులు అహ్మద్ పాషా ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా రెండోవ దశ అత్యంత ప్రమాదకరంగా, వేగంగా వ్యాప్తి చెందుతుందని, బెల్లంకొండ గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు, ఒక నెల పాటు తమ తమ ఇళ్లకే పరిమితం అవ్వాలని నిత్యవసర సరుకులు కుటుంబంలో ఒక్కరూ మాత్రమే వెళ్లి తెచ్చుకోవాలని, సరుకులు తెచ్చుకునే సమయంలో మాస్కు ధరించి, శానిటైజర్ వాడుతూ, భౌతిక దూరం పాటించి సరుకులు కొనుగోలు చేయాలని అమ్మకందారులు కూడా మాస్కు ధరించి కొనుగోలుదారులు భౌతిక దూరం ఉండేటట్టు కలుసుకోవాలని వారు కోరారు గ్రామంలో ఏరియాల వారీగా %ూచీవీ% లు వచ్చి అందజేస్తారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైకాపా మాజీ సర్పంచ్ మహ్మద్ షరీఫ్ కో ఆప్షన్ నెంబర్ జాన్ పీరా ( సిరిపురం మేస్త్రి ) చావలి రామయ్య , చావలి పెద్ద వెంకటేశ్వర్లు , జెడ్ పి హెచ్ ఎస్ చైర్మన్ బురన్ బాబు , సయ్యద్ అల్లాబక్షు హఫీజ్ , పెద్ద అల్లాబక్ష్ , కాలేషా వలి , జానీబాష , చావలి ఎసోబు , చావలి లక్ష్మమయ్య బెల్లంకొండ కార్యదర్శి దుర్గారావు ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలందరూ క్షేమంగా ఉండండి:టూ టౌన్ సీఐ కృష్ణయ్య





నరసరావుపేట, మే 09, ప్రజాపాలన ప్రతినిధి:ప్రజలందరూ క్షేమంగా ఉండండి ఇండ్ల లో నుండి బయటకు రావద్దని కరోనా బారిన పడవద్దని టూ టౌన్ సిఐ కృష్ణయ్య అన్నారు. ఆదివారం పట్టణము లో కరోనా కారణంగా ఇబ్బందులు పడుతున్న పేదవారికి భోజనం ప్యాకెట్స్ శానిటైజర్ మాస్కులు పంపిణీ చేసిన సి ఐ కృష్ణయ్య. నెకరికల్లు మండలం చల్లగుండ్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొక్క చిన్న గురువు భోజనం ప్యాకెట్స్ అందజేశారు. వాసవి సీనియర్ సిటిజన్స్ పట్టణ అధ్యక్షులు వెల్లంపల్లి కేశవరావు మాస్కులు శానిటైజర్ లు అందజేశారు . ఈ ఈ కార్యక్రమంలో లో పట్టణ సీఐ వారిని అభినందించారు. ఈ సందర్భంగా గా సి ఐ కృష్ణయ్య మాట్లాడుతూ నరసరావుపేట పట్టణ ప్రజలు అందరూ క్షేమంగా ఉ ండాలని కరోనా బారిన పడకుండా ఎవరు కూడా బయటకు రావద్దని అన్నారు. అనవసరంగా బయట తిరగకుండా అవసరమైతేనే రావాలని కరోనా మహమ్మారి రోజురోజుకు ఎక్కువవుతున్నా సందర్భంగా ఇంట్లోనే ఉండి తగు జాగ్రత్తలు తీసుకొ వాలని, ఎలాంటి ఫంక్షన్స్ చేయకుండా సామాజిక దూరం పాటిస్తూ ఉండాలని అన్నారు. అందరూ కలిసి జాగ్రత్త పాటిస్తేనే కరోనా మహమ్మారిని తరిమికొట్టా గలమని అన్నారు. ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోనే మీ పనులను ముగించుకోవాలి అని ఆ తర్వాత ఎవరు బయటకు రాకుండా ఉండాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రబ్బాని ,పోలీస్ సిబ్బంది , వెల్లంపల్లి కేశవరావు, ట్రస్ట్ చైర్మన్ పునూరి కృష్ణకుమారి,చేగు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఐ కనకారావు ఆధ్వర్యంలో పట్టణంలో మరియు మండలంలో కఠినతరంగా కర్ఫ్యూ అమలు



నందిగామమే10ప్రజాపాలన:కరోనా విజృంభిస్తున్న సమయంలోప్రజలు అనవసరంగా బయటకు రావద్ద ని బయటకు వచ్చి కరోనా కొని తెచ్చుకోవద్దని ప్రజల కు సీఐ కనకారావు హితవు పలికారుకరోనా నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని ఆయన తెలి పారు మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఎవరు బయ టకు రావద్దని ఆయన ప్రజలకు తెలియజేశారు మ ధ్యాహ్నం 12 గంటల తర్వాత నుండి ఉదయం 6 గం టల వరకు ఇద్దరు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది నిత్యం పట్టణంలో పెట్రోలింగ్ చేస్తూ ఎవరిని బయటకు రా కుండా కఠిన తరంగా కర్ఫ్యూ అమలయ్యేలా సిఐ కన కారావు ప్రణాళిక రూపొందించారు ఉదయం 6 గం టల నుండి మధ్యాహ్నం 12 గంటల సమయంలో బ యటకు వచ్చేవారు భౌతిక దూరం పాటించాలని ప్రతి ఒక్కరు మాస్కు ధరించాలని మాస్కు ధరించకుండా బయటకు వస్తే కఠినంగా చర్యలు ఉంటాయని ఆ య న తెలిపారు దుకాణాల వద్ద కూడా భౌతిక దూరం పా టించే నిత్యవసర వస్తువులు కొనుగోలు చేసుకోవా ల ని ప్రజలకు తెలిపారు.



## ఉచిత కరోనా మందుల కిట్లు పంపిణీ

బెల్లంకొండ,మే 09, ప్రజాపాలన ప్రతినిధి: పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు నంబూరి శంకర్రావు హెూం ఐసోలేషన్ లో ఉండి చికిత్స పొందుతున్న కరోనా పేషెంట్లకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని న్యూ చిట్యాల గ్రామ సర్పంచ్ బానావత్ నరసింహ నాయక్ తెలిపారు ఆదివారం నాడు ఈ ఉచిత కిట్లను ఆశావర్కర్ల సమక్షంలో హెూమ్ ఐసోలేషన్ లో ఉంటున్న పదిమందికి కిట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు ఈ కిట్లో ఫ్యాన్ టాప్ డి పారాసెట్మాల్ %ఎబశ్రీఅజఉ% జింక్ %ఎబశ్రీఉఎఅఅవతీఘశ్రీ% విటమిన్ సి విత్ జింక్ %జఉ్ఘ-ఎఱఅ ు% విత్ కాల్షియం లివో %ఎఓతీశీస్త్రవఅ% రేస్ %జూవసఱఎ% అజిత్రోమైసిన్ మాస్కు ఈ కిట్ లో ఉన్నట్లు వారు తెలిపారు ఎవరికైనా జ్వరం జలుబు దగ్గు విరేచనాలు ఒళ్ళు నొప్పులు ఉన్నవారు వెంటనే తొలిరోజే ఏఎన్ఎం లేదా డాక్టర్ ని సంప్రదించి కరోనా పరీక్షలు చేయించుకోవాలి అన్నారు పండ్లు పోషక ఆహారంలో పాలు వ్యాయాయం యోగ మొదలైన వాటితో వేడి నీళ్లు ఆవిరిపట్టాలి కరోనా కు మనోధైర్యం మే మంచి పోషక ఆహారం అన్నారు ఆ టాబ్లెట్ లు ఏ విధంగా వాడాలో ప్రతి కిట్ లో క్లుప్తంగా వ్రాసి ఉందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మురి మేకల హుస్సేన్ షేక్ సుభాని మొగలి రవీంద్ర పాశం రామకోటేశ్వరరావు ఏఎన్ఎంలు భూక్య రమాదేవి నున్సవత్ విజయ లక్ష్మీ బాయి.

## లోకకల్యాణం కోసం మృత్యుంజయ హెూమం



పొన్నూరు, మే 09, ప్రజాపాలన ప్రతినిధి: పొన్నూరు పట్టణంలోని శ్రీ ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రాంగణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం పొన్నూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో లోకకల్యాణం కోసం మృత్యుంజయ పాశుపత హెూమం నిర్వహించారు. ఆర్యవైశ్యుల క్షేమం కోసం, లోకకల్యాణం కోసం కరోనా మహమ్మారి నుంచి దేశ క్షేమం కోసం మృత్యుంజయ హెూమం నిర్వహించా మని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కారుమూరు ప్రకాష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కరోనాతో పోయిన వ్యక్తికి దహనసంస్కారాలు



పెనుగంచిప్రోలు 10వే ( ప్రజాపాలన ) కొనకంచి గ్రామం లో కరోనా పాజిటివ్ వ్యక్తి చనిపోవడం వల్ల గ్రామస్థు లు ఎవరు సహకరించక పోయినా కుటుంబ సభ్యులు మరియు పంచాయతి సిబ్బంది,మెడికల్ సిబ్బంది క లిసి చనిపోయిన వ్యక్తిని స్మశానానికి తీసుకువెళ్లడం జరిగినది.ఈ కార్యక్రమం లో సొసైటీ అధ్యకులు కన గాల శ్రీను దగ్గరుండి పీపీఈ కిట్స్ , సానిటిజర్స్ ,మరి యు తీసుకువెళ్ళడానికి వచ్చిన వారికి సుమారు 15 000 రూపాయలు ఖర్చు పెట్టి పాజిటివ్ వచ్చిన వ్యక్తి ని ఈరోజు దహన సంస్కారాలు చేయడం జరిగినది ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శ్రీమతి గొనెల దేవి కూడా గ్రామస్థులు లకి,అదే వీధి లోని ప్రజలకు భయ పడకుండా ఉండుటకు దగ్గరుండి సనిటైజేషన్ చేయిం చిన పంచాయతీ కార్యదర్శి బి.ఏడుకొండలు

## కళాకారులకు ఆర్థిక చేయూత

వేటపాలెం, మే9, ప్రజాపాలన ప్రతినిధి: రంగస్థల కళలు అనగానే మన కళ్ళ ముందు సత్య హరిశ్చంద్ర, చింతామణి, శ్రీకృష్ణ రాయబారం, రామాంజనేయ యుద్ధం మొదలగు నాటకాలు కదలాడుతాయి. 1980 నుంచి 2000 దశకాల్లో అటు సినీ రంగంతో పాటు నాటక రంగం బహు ప్రాచుర్యం పొందింది. టీవీల రాకతో నాటక రంగం అమాంతం నిరాదరణకు లోనైంది. ప్రస్తుత కాలంలో కొంతమంది పాతతరం కళాకారులు కళపై మక్కువతో అక్కడక్కడ నాటకాలు ఆడుతున్నారు. కోవిడ్- 19 కారణంగా అన్ని రంగాలలాగే కళారంగం కూడా ప్రదర్శనలు లేక కళాకారులు ఆర్థిక ఇబ్బందులతో పాటు, కరోనా సోకి కొందరు మరణిస్తే, మరి కొందరు చికిత్స పొందుతూ ఉన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న కళాకారులను ఆదుకునేందుకు ఆంధ్రా తాన్‌సేన్ డీవీ సుబ్బారావు సేవాసంస్థ ముందుకు వచ్చింది. తమ సంస్థ ద్వారా జూనియర్ డీవీ సుబ్బారావు ఆంధ్రా, తెలంగాణాలోని దాదాపు 50మందికి పైగా గత కొద్ది రోజులుగా ఆర్థిక సాయమందిస్తున్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న కళాకారులకు రూ. 5వేలు, పెద్ద కళాకారులకు రూ. 3వేలు, చిన్న కళాకారులకు రూ. 2వేలు వంతున అందజేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపుగా రూ లక్షన్నర వరకు కళాకారులకు పంపారు. ఈ సహాయార్థంలో కొందరు కళాకారులు, కళాభిమానులు తమ వంతు సాయమందిస్తున్నారు. ప్రజాభిమానం పొందిన కళా రంగం నేడు దయనీయంగా మారింది.

# పోలీస్ అన్న .....నీకు నా సెల్యూట్











**కనపడని కరోనా శత్రువులతో పోరాడేదే... పోలీసే...పోలీస్**

**కరోనా సమయంలో పోలీసుల కృషి అభినందనీయం**

**నరసరావుపేటలో వన్ టౌన్ సిఐ ప్రభాకర్ , టూ టౌన్ సిఐ కృష్ణయ్య , రూరల్ సీఐ అచ్చయ్య , వన్ టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు ,టూ టౌన్ ఎస్ ఐ రబ్బాని ఖాన్, రూరల్ ఎస్ఐ లక్ష్మీ నారాయణ రెడ్డి సేవలు అభినందనీయం**

నరసరావుపేట, వే 09, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా అనే మనకు కనపడని శత్రువుతో పోరాటం చేస్తున్న వీరుడే పోలీస్. అలాంటి పోలీస్ అన్న నీకు నా సెల్యూట్. కార్ఫ్యు జరుగుతున్నా సమయంలో మనం పోలీస్ వారిని బయట ఉంచి మనం ఇంట్లో ఉ ండడమే వారికీ మనమిచ్చే నిజమైన గౌరవం. మనం ప్రశాంతంగా నిద్రిస్తున్న సమయంలో మన చుట్టూ ఉన్న నాలుగు దిక్కులు కాపలా కస్తూ ప్రజల మానా ప్రాణాలను కాపాడేవారే పోలీసు అని చెప్పవచ్చు .

పోలీస్ అంటే

(పి) పబ్లిక్

(ఓ ) ఆఫీసర్

(ఎల్) ఫర్ లీగల్

( ఐ )ఇన్వెస్టిగేషన్

( సి) అండ్ క్రిమినల్

(ఈ )ఎమర్జెన్సీ....

వీటినన్నిటిని పుణికిపుచ్చుకున్న వారే పోలీస్

ఆపద, ప్రమాదం, శాంతిభద్రతలు, లా%డ%ఆర్డర్ , వ్యక్తిగతం ఇలా ప్రతి సమస్య పరిష్కారానికి గుర్తువచ్చేది పోలీసు వృత్తి పరంగా ప్రాణశకటం అని తెలిసినను అలుపెరుగక ఎక్కడ రాజి పడుటలేదు. డాక్టర్ రోగులను మాత్రమే కాపాడతాడు ఉపాధ్యాయుడు. పిల్లలకు సర్వ బుద్దులు నేర్పుతాడు, ఇంజనీర్. కట్టడాలను కడతాడు వివిధవృత్తుల వారు ఆయా వాటికీ సంబందించినవి మాత్రవేం కాపాడుకుంటారు కానీ పోలీసు వీళ్ళందరికీ రక్షగా ఉంటున్నాడు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో పోలీస్ అనే వ్యక్తి ప్రజలను కాపాడాలనే ఉద్దేశంతో విధినిర్వహణకు అంకితమవుతూ భార్య పిల్లలను ఆప్యాయంగా పలకరించే పరిస్థితికి నోచుకోలేని వారు కూడా పోలీసులే అని చెప్పవచ్చు దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి విజ్రూంబిస్తున్న తరుణంలో సొంతవారికి సైతం దూరంగా ఉంటూ ప్రజల రక్షణనే ద్యేయంగా పని చేసే వారే పోలీస్ అనేది అక్షర సత్యంగా చెప్పవచ్చు చేతిలో ఎటువంటి ఆయుధం లేకపోయినా కరోనా మహమ్మారి సోకితే ప్రమాదం అని తెలిసిన ప్రజల యెాగక్షేమాల కోసం కరోనాపై పోరాడే మొదటి వ్యక్తి పోలీసే ఓ పోలీసన్నా నువ్వు చేస్తున్న కృషి అభినందనీయం ప్రభుత్వం ప్రకటించిన కార్ఫ్య ను సమర్ధవంతంగా అమలు చేయటంలో మీ కృషి అభినందనీయమని చెప్పవచ్చు. కార్ఫ్య సమయంలో నరసరావుపేట పోలీసు సిబ్బంది ముఖ్యంగా నరసరావుపేట వన్ టౌన్ సి ఐ ప్రభాకర్ , టూ టౌన్ సిఐ కృష్ణయ్య , రూరల్ సీఐ అచ్చయ్య , వన్ టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు ,టూ టౌన్ ఎస్ ఐ రెబ్బాని ఖాన్ ,రూరల్ ఎస్ఐ లక్ష్మీ నారాయణ రెడ్డి తీరు అమోహం.పట్టణంలో, మండలంలో ప్రతి గ్రామంలో పోలీసులు చూపిస్తున్న చొరవ మంచి పరిణామం. కరోనా వ్యాధి వలన జరిగే అనర్దాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ ఈ మహమ్మారి బారిన ఎవరు పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను సూచిస్తూ ప్రజల క్షేమమే ద్యేయంగా పోలీసులు పనిచేస్తున్నారనేది అక్షరాలా నిజవే అని చెప్పవచ్చు. సామజిక దూరం పాటించాలని ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ ప్రజలను కరోనా బారిన పడకుండా రక్షణగా నిలుస్తుంది పోలీసులే ఎవరు కూడా ఇంట్లోనుంచి బయటకు రావద్దు అంటూ కాలు బయట పెడితే కరోనా వ్యాధి సోకె ప్రమాదం ఉ ందని అందరికి తెలియపరుస్తూ ప్రజలకు సూచనలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మాస్క్ లు ధరించాలని కూడా పోలీసులు ప్రజలను వేడుకుంటున్నారు. ఏదేమైనా కంటికి కులుకు లేకుండా మనకు రక్షణగా కాపలాకాస్తూ మనం ఇంటిలో హాయిగా ఉంటే కుటుంబాన్ని సయితం దూరంగా ఉంటూ ప్రజల శ్రేయస్సే విధినిర్వహణగా భావించి అండగా నిలుస్తున్న పోలీసులను పట్టణ, మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## పటిష్టంగా కర్ఫ్యూ అమలు

**బయటకు వస్తే జరిమానా తప్పదు**

**బెల్లంకొండ ఎస్ఐ. కే. రాజశేఖర్**

బెల్లంకొండ: (ప్రజా పాలన) కరోనా నియంత్రణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రెండు వారాల పాటు మధ్యాహ్నం 12 గంటల నుండి ఉ దయం 6 గంటల వరకు కర్ఫ్యూ ను విధించినట్టు బెల్లంకొండ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు మండలంలో కర్ఫ్యూ ను అమలు చేసే క్రమంలో ఆదివారం మండలంలో పలు గ్రామాలను పర్యటించి పలు వాహనాలపై తిరుగుతున్న ప్రజలను ఆపి కర్ఫ్యూ అమలు చేయడం ప్రధాన ఉద్దేశం పై అవగాహన కల్పించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రచార సాధనాల ద్వారా కర్ఫ్యూ సమయాలను తెలియ పరుస్తున్న అవగాహన లేకుండా ప్రభుత్వ ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ రోడ్లపై తిరుగుతున్న వాహన చోదకులు పై ఎస్ఐ ఆగ్రహం వ్యక్తం చేశారు అనవసరంగా బయటికి వస్తే వాహనాలు సీజ్ చేయడం కాకుండా జరిమానాలు విధించి కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు మండల పరిధిలోని ప్రజలు అందరూ అవసరం లేకుండా బయటికి రావద్దని ఎస్ ఐ అన్నారు కరోనాని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ మాస్కు లు ధరించలని ప్రతి ఒక్కరూ బయటికి రాకుండా ఇంటి వద్దనే ఉండేవిధంగా చూసుకోవాలని వారు తెలిపారు ఎవరైనా నిబంధనలను అతిక్రమించి రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్ఐ సత్యనారాయణ. హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్. వేణు వెంకట్రావు ప్రసాద్ నాయక్ సిబ్బంది పాల్గొన్నారు






ప్రజాపాలన
సంపాదకీయం
సోమవారం 10, మే 2021

# ఫాసిజంపై ప్రజా విజయం

ఫాసిజం మీద తిరుగులేని విజయాన్ని సోవియట్ రెడార్మీ సాధించి బెర్లిన్ రీచ్‌స్టాగ్ భవనంపై ఎర్ర జెండా ఎగరేసి నేటికి 76 సంవత్సరాలు! అత్యంత పాశవికంగా, నిరంకుశంగా ఇతర దేశాల స్వాతంత్ర్యాన్ని, స్వంత దేశాలలో సైతం ప్రజాస్వామ్యాన్ని అణచివేసి ప్రపంచ మానవాళికే పెను సవాలుగా హిట్లర్ ఫాసిజం పరిణమించింది. హిట్లర్ తో చేతులు కలిపి ఇటలీ అధినేత ముసోలినీ, జపాన్ ప్రభువు టోజో అక్షరాజ్య కూటమిగా ఏర్పడ్డారు. యావత్ ప్రపంచాన్నీ తమ కైవసం చేసుకోవాలని మారణహోమం తలపెట్టారు. సోవియట్ సేనలు కామ్రేడ్ స్టాలిన్ నేతృత్వంలో, ఆ మహానేత రచించిన అపూర్వమైన వ్యూహాన్ని దిగ్విజయంగా అమలు చేశాయి. యుద్ధం మొదలైన తొలి నాళ్ళలో పొందిన విజయాలను చూసుకుని తమకీ ప్రపంచంలో ఎదురే లేదని విర్రవీగిన హిట్లర్ సైన్యాలను మట్టి కరిపించాయి. ప్రపంచానికి పట్టిన ఫాసిస్టు చీడను వదిలించాయి. ఆ విజయ స్ఫూర్తితో ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా లలో శతాబ్దాల వలస పాలనకు వ్యతిరేకంగా జాతీయోద్యమాలు వెల్లువెత్తాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలు నెలకొన్నాయి. ఒకే జాతికి ప్రపంచాన్ని ఏలే అర్హత ఉందన్న జాతి దురహంకారం ఫాసిజం ప్రధాన లక్షణం. ఆ ఫాసిజం ఓడిపోవడంతో, ప్రపంచం అంతటా అసంఖ్యాకంగా ఉన్న జాతులు, వాటి వాటి భిన్న, విశిష్ట సంస్కృతులు, స్వేచ్ఛాగానాలు చేయగలిగాయి. భారతదేశంలో సైతం జాతుల స్వయం నిర్ణయాధికార హక్కుల కోసం వీర తెలంగాణ సాయుధ పోరాటం, ఐక్య కేరళ, సంయుక్త మహారాష్ట్ర, కాశ్మీర్ తదితర ప్రాంతాలలో ఉవ్వెత్తున జరిగిన ప్రజా ఉద్యమాలే నేటి భారత దేశపు ఫెడరల్ వ్యవస్థకు ప్రాతిపదికనేర్పరిచాయి. ఆ ఉద్యమాలు దేశ వ్యాప్తంగా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగుతున్న జాతీయోద్యమానికి సంపూర్ణత్వాన్ని కల్పించాయి. 1930 దశకంలో ఏర్పడిన పెట్టుబడిదారీ సార్వత్రిక సంక్షోభం ఫాసిస్టు శక్తులు తలెత్తడానికి దోహదం చేసినట్టే 2008 నుండి ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న పెట్టుబడిదారీ సంక్షోభం ఆయా దేశాలలో నయా ఫాసిస్టు లక్షణాలున్న పార్టీలను, అధినేతలను అధికారంలో కూచోబెట్టడానికి దోహదం చేసింది. డొనాల్డ్ ట్రంప్, బోల్సనారో, పుతిన్, మక్రాన్, ఎర్దొగన్, డ్యుటుర్టె వంటి వారంతా ఆ కోవలోనివారే. వారి సరసన మోడీ కూడా నిలుస్తాడు. ఆనాడు ఫాసిస్టు ప్రమాదం గురించి ముందు నుంచే ప్రపంచాన్ని స్టాలిన్ హెచ్చరించాడు. కాని తమ అతితెలివి రాజకీయాలతో బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా వంటి పెట్టుబడిదారీ దేశాలన్నీ ఆ హెచ్చరికలను నిర్లక్ష్యం చేయడమేగాక, హిట్లర్ పట్ల సానుకూలంగాను, మెతకగాను వ్యవహరించాయి. అదే హిట్లర్ కు కొమ్ములు తెచ్చింది. అదే విధంగా మన దేశంలో బిజెపి హిందూత్వ రాజకీయాల ప్రమాదం గురించి సిపిఎం, ఇతర వామపక్షాలు అద్వానీ రథయాత్ర నాటి నుండీ హెచ్చరిస్తూనే వున్నాయి. కాని కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలు ఆ హెచ్చరికలను తోసిపుచ్చాయి. కేవలం బిజెపి పట్ల మెతకగా వ్యవహరించడమే గాక, తాను కూడా హిందూత్వ వాదినేనని చెప్పుకోడానికి కాంగ్రెస్ తాపత్రయ పడుతూనే వుంది. ఇక ప్రాంతీయ పార్టీలన్నీ దాదాపుగా బిజెపితో ఎప్పుడో ఒకప్పుడు అంటకాగినవే. ఇప్పుడు తమ పార్టీకే స్వంతంగా లోక్‌సభలో మెజారిటీ రావడంతో తన అసలు రూపం బైట పెట్టింది బిజెపి. అన్ని విధాలా దేశాన్ని, ప్రజల జీవితాలను, ప్రజాస్వామ్య వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తోంది. ఈ కరోనా మహమ్మారి సృష్టించిన విలయంలో ప్రజలను ఆదుకునే మాట అటుంచి ప్రత్యక్ష నరకం చూపిస్తోంది. బిజెపి అసలు స్వరూపం స్పష్టంగా బైటపడిన తర్వాతనైనా కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలు ఇన్నాళ్ళూ తామనుసరించిన వైఖరులు ఎంత నష్టదాయకమో గ్రహించాలి. దేశంలో తిరిగి జాతీయోద్యమ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని బలంగా నెలకొల్పడానికి కలిసిరావాలి. ఆ విధంగా వాటిలో మార్పు వస్తుందా, రాదా అన్నది కాలం నిర్ణయిస్తుంది. కాని ఒకటి మాత్రం స్పష్టం. ఆనాడు ఏవిధంగా హిట్లర్ ఫాసిస్టు మూకల్ని సోవియట్ ప్రజాసైన్యం మట్టిగరిపించిందో, రానున్న కాలంలో మన దేశంలో కూడా బిజెపి ఫాసిస్టు విధానాల భరతం పట్టబోయేది ప్రజా పోరాటాలే. అప్రతిహతంగా కొనసాగుతున్న రైతన్నల ఆందోళన రాబోయే పరిణామాలకు సంకేతం.

## స్వాతంత్ర్య సమరయోధులను అనుక్షణం స్మరించుకోవాలి

డోన్ పట్టణం నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధురాలు శ్రీమతి దుర్గాభాయ్ దేశ్ ముఖ్ గారి వర్ధంతి మరియు సంఘ సంస్కర్త శ్రీ గోపాలకృష్ణ గోఖలే గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళులు అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూలిమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు

1) దుర్గాబాయి దేశ్‌ముఖ్ పేరు పొందిన స్వాతంత్ర్య సమర యోధురాలు, సంఘ సంస్కర్త మరియు రచయిత్రి. 1909వ సంవత్సరం జూలై 15వ తేదీన రాజమండ్రిలో కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు దుర్గాబాయి జన్మించారు. ఈమె బాల్యం నుండీ ప్రతిభాపాటవాలను కనబరుస్తూ హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసులవారికీ విద్యాబోధన అందించేవారు. బెనారస్ విశ్వవిద్యాలయం నుండి మెట్రిక్యులేషన్, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ , ఎల్.ఎల్.బి పూర్తిచేసింది. దుర్గాబాయి చిన్ననాటి నుండే స్వాతంత్ర పోరాటంలో పాలుపంచుకుంది. తెలుగుగడ్డ పై మహాత్మా గాంధీ రాకను పురస్కరించుకుని 12 ఏళ్ళ వయసులోనే ఈమె విరాళాలను సేకరించి ఆయనకు అందజేసింది. మహాత్ముని సూచన మేరకు మారుఆలోచించకుండా తన చేతులకు ఉన్న బంగారు గాజులను కూడా విరాళంగా అందించింది. స్త్రీ ల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేసిన దుర్గాభాయి కి ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది మరియు పద్మ విభూషణ్ ,నెహ్రూ లిటరసీ అవార్డు,యునెస్కో నుండి పాల్ జి. హాఫ్‌మన్ అవార్డు పొందిన మహోన్నతమైన స్త్రీ మూర్తి. ఈమె మే 9 1981 న స్వర్గస్తులైనారు. 2) శ్రీ గోపాలక్రిష్ణ గోఖలే మే 9, 1866 న జన్మించారు. భారత స్వాతంత్ర్య సమర యోధుడు. గొప్ప సామాజిక సేవకుడు. కళాశాల విద్యనభ్యసించిన మొదటి తరం భారతీయుల్లో గోఖలే ప్రముఖుడు. ఇతను సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ ని స్థాపించాడు. ఈయన ఫిబ్రవరి19, 1915 స్వర్గస్తులైనారు. ఇలాంటి మహనీయులైన స్వాతంత్ర సమరయోధులను ఎల్లవేళల స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

**పి. మహమ్మద్ రఫి**
**సామాజిక కార్యకర్త డోన్**

## అమ్మ పిలుపు !




అమ్మ పిలుపు
అపురూపం
అమ్మ మాట
అనురాగం
అమ్మ జోల పాట
మధురం
అమ్మ లాలి పాట
అద్భుతం
అమ్మ ఆప్యాయత
ఆదర్శం
అమ్మ ఆదరణ
ఒక వరం
అమ్మ ప్రేమ
అన్ని ప్రేమల
కన్నా గొప్పది
అమ్మ ఒక దేవత
అమ్మ ఒక అన్నపూర్ణ
జన్మను ప్రసాదించే తల్లి
అమ్మ అందరికీ అమ్మ
ఈలోకంలో అమ్మ
ఒక మణిదీపం
బాలల లోకంలో
కీర్తి కిరీటం అమ్మ
అమ్మకు అభినందనలు !

**– ఎల**

# సర్వం సమర్పయామి



నేడు జగన్ ప్రభుత్వం తమకున్న వాటాల మొత్తాన్ని అమ్మేయాలని నిర్ణయించడం, 2002లో చంద్రబాబు చేసుకున్న ఒప్పందం కంటే కూడా అనేక విధాలుగా నష్టకరమైనది. ఎలాగంటే, ఇప్పుడు వాటాలమ్మడమంటే ప్రభుత్వం లీజుకు ఇచ్చిన 1800 ఎకరాలపై శాశ్వతంగా హక్కును కోల్పోవడమే. రెండోది, 30 సంవత్సరాలు, ఆపై మరో 20 సంవత్సరాలు రావలసిన లీజు సొమ్ము, లాభాలలో వాటా కూడా పూర్తిగా కోల్పోవలసిందే. మూడోది, 2002 ఒప్పందం ప్రకారం పోర్టు యాజమాన్యానికి అత్యధికంగా 50 సంవత్సరాల వరకు మాత్రమే ఉన్న హక్కు కాస్తా నేడు శాశ్వతమవుతుంది. ఏ రకంగా చూసినా ఇది రాష్ట్ర ప్రయోజనాలకు భంగకరం. ఇటీవల రాష్ట్ర కేబినెట్ సమావేశంలో విశాఖ జిల్లా గంగవరం పోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికున్న 10.39 శాతం వాటాను అదాని సంస్థకు అమ్మాలని నిర్ణయించారు. ఈ అమ్మకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.645 కోట్లు వస్తాయని కూడా అంచనా వేశారు. గంగవరం పోర్టులో నేడు డివిఎస్ రాజు కుటుంబానికి 58.11 శాతం, లాకెసైడ్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ కు 31.50 శాతం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 10.39 శాతం వాటాలున్నాయి. మొదటి రెండింటి నుండి వాటాలను అదాని సంస్థ కొనేసింది. నేడు రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వాటాలమ్మేస్తే, ఇక మొత్తం నూరు శాతం అదాని పరమవుతుంది. ఇది ఒక క్రమంలో పరిశీలిస్తే, స్టీల్ నిర్వాసితుల భూమి ద్వారా ఒక ప్రవేటు పోర్టు, దాని ద్వారా నేడు ఒక కార్పొరేట్ కంపెనీకి బదిలీ జరుగుతోంది. గంగవరం పోర్టు నిర్మాణం వెనుక పెద్ద చరిత్రే ఉంది. దేశంలోనే లోతైన ఈ పోర్టును తమ స్వంత నిధులతో నిర్మిస్తామని 1998 లోనే ప్రభుత్వ రంగ విశాఖపట్నం పోర్టు ముందుకు వచ్చింది. దీన్ని కేంద్ర ప్రభుత్వ పోర్టుల డిపార్ట్‌మెంటు కూడా ఆమోదించింది. స్టీల్‌ప్లాంట్ ఎగుమతులు, దిగుమతుల అవసరాల కనుగుణంగా ఉంటుంది కాబట్టి తామే నిర్మిస్తామని స్టీల్‌ప్లాంట్ కూడా తెలిపింది. అయితే నాటి చంద్రబాబు ప్రభుత్వం వీటిని ఆమోదించకుండా రాష్ట్ర ప్రభుత్వమే పిపిపి పద్ధతిలో నిర్మాణం చేబడుతుందని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించారు. దీనికనుగుణంగా డివిఎస్ రాజు కన్సార్టియంకు (గంగవరం పోర్ట్ లిమిటెడ్) రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య 2002 లో ఒక ఒప్పందం కుదిరింది. దీని ఆధారంగా మొత్తం భూమిని యాజమాన్యానికి బదలాయించారు. ఈ ప్రైవేటు పోర్టు నిర్మాణానికి వ్యతిరేకంగా స్థానికంగా పెద్ద ఉద్యమమే జరిగింది. 2005 లో నాటి రాజశేఖర రెడ్డి ప్రభుత్వం పోలీసు కాల్పులలో ఒక మత్స్య కార్మికుడి ప్రాణాలు బలిగొంది. అనేక మంది ఉద్యమకారులను నెలల తరబడి జైళ్ళలో నిర్బంధించింది. గంగవరం పోర్టుకు ప్రభుత్వ అధికారిక వివరాల ప్రకారం 2852 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. 604.96 ఎకరాల రెవిన్యూ భూమిని రూ.53.73 కోట్లకు కేటాయించింది. కొంత భూమి ప్రైవేటుగా సేకరించబడింది. ఇదికాక స్టీల్‌ప్లాంటు నుండి 1400 ఎకరాల భూమి కేటాయించేలా లేఖ రాసి (26.08.2002) కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించింది. ఈ 1400 ఎకరాలలో 700 ఎకరాలకు రూ. 20.82 కోట్లను అంటే ఎకరాకు రూ. 2.97 లక్షల చొప్పున పోర్టు యాజమాన్యం స్టీల్ ప్లాంటుకు చెల్లించింది. మిగిలిన 700 ఎకరాలకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం విశాఖ జిల్లాలోని మారుమూల గ్రామీణ ప్రాంతంలో భూమిని స్టీల్ ప్లాంటుకు కేటాయించింది. ఇలా స్టీల్ ప్లాంట్ భూమి 1400 ఎకరాలు, ప్రభుత్వ భూమి 273.13 ఎకరాలు, ప్రవేటు యజమానుల నుండి 126.87 ఎకరాల భూమిని సేకరించడం ద్వారా మొత్తం 1800 ఎకరాల భూమిని సమకూర్చుకుని రాష్ట్ర ప్రభుత్వం 10.39 శాతం ఈక్విటీకి గాను గంగవరం పోర్టుకు బదిలీ చేసింది. దీనికనుగుణంగా గంగవరం పోర్టుకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య 17.07.2002 న ఒక ఒప్పందం జరిగింది. ఆ ఒప్పందం ప్రకారం ఈ భూమిని ప్రభుత్వం పోర్టు యాజమాన్యానికి 30 సంవత్సరాలకు లీజుకు ఇస్తుంది. ఇరు పక్షాల అప్పటి ఆమోదం మేరకు మరో పదేసి సంవత్సరాల చొప్పున రెండు సార్లు పొడిగించవచ్చు. ఈక్విటీ వాటాకు గాను, పోర్టు యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి మొదటి 30 సంవత్సరాలలో స్థూల ఆదాయంలో 2.1 శాతం చొప్పున చెల్లించాలి. తరువాత దీన్ని పొడిగిస్తే, 31-40 సంవత్సరాల రెట్టింపు అంటే 4.2 శాతం చేయాలి. 41-50 సంవత్సరాల మధ్య దానిపై రెట్టింపు 8.4 శాతం చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జి, అమ్మకం పన్నుతో సహా అనేక మినహాయింపులు పోర్టు యాజమాన్యానికి కల్పించింది. దీనికి మించి ఈ పోర్టును విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి నుండి మినహాయించి, ఇండిస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ అనే ప్రత్యేక హోదా ఏర్పాటు చేసింది. దీని వల్ల విశాఖ మునిసిపాలిటీకి వీరు ఏ రకమైన పన్నులు గాని, ఇతర సెస్సులు గాని చెల్లించనవసరం లేకుండా ప్రభుత్వం రాయితీ కల్పించింది. పోర్టు యాజమాన్యం ఈ భూమిని 13 బ్యాంకుల కన్సార్టియంలో తనఖా పెట్టి రూ.1170 కోట్లు అప్పు తీసుకుని పోర్టును నిర్మించింది. ఇలా పైసా స్వంత పెట్టుబడి లేకుండా యాజమాన్యం పోర్టును స్వాధీనం చేసుకుంది. ఇక్కడ ఇంకో మతలబు కూడా జరిగింది. అదేమిటంటే, ఈ భూమిని ప్రభుత్వం ఆగస్టు 2007న పోర్టు యాజమాన్యానికి బదలాయించింది. కానీ విచిత్రంగా రేటును మాత్రం ఒప్పందం జరిగిన 2002 నాటిదే నిర్ణయించారు. దీనర్థం ఈ ఐదేళ్ళ కాలంలో పెరిగిన భూమి విలువను ప్రభుత్వం కోల్పోయింది. దీని ఆధారంగానే 50 సంవత్సరాలకు చెల్లిస్తారు కాబట్టి, భవిష్యత్తు ఆదాయం కూడా ప్రభుత్వం కోల్పోతుంది. నాటి రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ విలువ కంటే తక్కువకు, అది కూడా ఐదు సంవత్సరాల క్రితం రేటుకు గంగవరం పోర్టుకు ఈ స్థలాన్ని కేటాయించింది. ప్రభుత్వం అప్పుడే కానీ ఆనాటి మార్కెట్ విలువకు కేటాయించి ఉండి ఉంటే, ప్రభుత్వం కనీసం 90 శాతం వాటాను కలిగి, రాష్ట్ర ప్రభుత్వ పోర్టుగా ఉండేది. ఇలా అప్పటి ప్రభుత్వ నిర్ణయం వల్ల ప్రభుత్వానికి చాలా నష్టం జరిగింది, ప్రైవేటు పోర్టుకు మాత్రం బాగా లాభం జరిగింది. దీనికి తోడు పోర్టు యాజమాన్యం ఆనాడు ఉపాధికై చేసుకున్న అనేక ఒప్పందాలను నేటికీ అమలు చేయడం లేదు. ఈ పోర్టు రాక వల్ల గంగవరం గ్రామంలో రెండు వేల మందికి పైగా గ్రామస్థులు ఉపాధి కోల్పోయారు. వీరందరికి ప్రత్యామ్నాయ వేట వృత్తి ఏర్పాటుకై జెట్టి నిర్మిస్తామని, అప్పటి వరకు ప్రతి నెలా రెండు నుండి మూడు వేల రూపాయలు చెల్లిస్తామని, 600 మందికి పోర్టులో శాశ్వత ఉపాధి కల్పిస్తామనే హామీలలో ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు చేయలేదు. స్టీల్ ప్లాంటుకు బెర్తుల కేటాయింపులో ప్రాధాన్యత ఇస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది. అయితే అది కూడా అమలు కావడం లేదు. ఇలా అన్ని ఒప్పందాలను యాజమాన్యం ఉల్లంఘిస్తూనే ఉంది. అయినా వరుస ప్రభుత్వాలలో చలనం లేదు. నేడు జగన్ ప్రభుత్వం వీటన్నింటినీ తలదన్ని, శాశ్వతంగా తెర పడేలా తమకున్న వాటాల మొత్తాన్ని అమ్మేయాలని నిర్ణయించడం, 2002 లో చంద్రబాబు చేసుకున్న ఒప్పందం కంటే కూడా అనేక విధాలుగా నష్టకరమైనది. ఎలాగంటే, ఇప్పుడు వాటాలమ్మడమంటే ప్రభుత్వం లీజుకు ఇచ్చిన 1800 ఎకరాలపై శాశ్వతంగా హక్కును కోల్పోవడమే. రెండోది, 30 సంవత్సరాలు, ఆపై మరో 20 సంవత్సరాలు రావలసిన లీజు సొమ్ము, లాభాలలో వాటా కూడా పూర్తిగా కోల్పోవలసిందే. మూడోది, 2002 ఒప్పందం ప్రకారం పోర్టు యాజమాన్యానికి అత్యధికంగా 50 సంవత్సరాల వరకు మాత్రమే ఉన్న హక్కు కాస్తా నేడు శాశ్వతమవుతుంది. ఇలా ఏ రకంగా చూసినా ఇది రాష్ట్ర ప్రయోజనాలకు భంగకరం. గత ప్రభుత్వమే తీవ్ర తప్పిదాలు చేసిందనుకుంటే, నేటి ప్రభుత్వం మరింత తప్పు చేస్తోంది. నేడు ఈ ప్రాంతంలో రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంటు ప్రకారం గజం 9,500 లెక్కన మొత్తం 1800 ఎకరాల విలువ రూ. 8276 కోట్లు. వాస్తవంగా ఇక్కడ మార్కెట్ విలువ గజం రూ. 35 వేలుంది. ఇంత విలువైన సొత్తును కేవలం రూ. 645 కోట్లకు అమ్మేయాలని నిర్ణయించడం అవివేకమే. ప్రభుత్వ ఖజానాకు మాత్రమే కాక, వృత్తి కోల్పోయిన మత్స్యకారులకు, స్టీల్‌ప్లాంటుకు కూడా మరింత నష్టం చేకూర్చేలా ప్రభుత్వ నిర్ణయం ఉంది. వీటికి మించి, అసలు గంగవరం పోర్టు లోని వాటాలను అమ్మే హక్కే 2002 ఒప్పందం ప్రకారం యాజమాన్యానికి లేదు. ఎందువల్లనంటే, ఇది కేవలం 30 సంవత్సరాలకు లీజుకు తీసుకున్న స్థలం మాత్రమే. ఇప్పటికే సగం కాలం అయిపోయింది. నడిపితే తాను నడపాలి, లేదా రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలి. అందులోనూ, విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ను ప్రవేటీకరించాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని రాష్ట్ర వ్యాపితంగా ప్రజలు పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వ ఈ నిర్ణయం కేంద్ర ప్రభుత్వానికి బలం చేకూర్చేదిగా ఉంది. వెరసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఈ నిర్ణయాలు రెండూ కలిపి రాష్ట్రాభివృద్ధికి, ముఖ్యంగా ఉత్తరాంధ్ర అభివృద్ధికి తీవ్ర విఘాతం కలిగిస్తాయి. రూపాయి పెట్టుబడి లేకుండా దేశంలోనే లోతైన పోర్టుగా, రూ.500 కోట్లకు పైగా ఆదాయంతో నేడు గంగవరం పోర్టు ఎదగడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వ సహకారమే. ఈ ప్రాంత ప్రజలకు నిర్బంధం, కాలుష్యం, ఉపాధి పోవడం తప్ప ఈ పోర్టు వల్ల ఒరిగిందేమీ లేదు. మత్స్యకారుల ఉపాధి, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలు వంటి అంశాలన్నీ గమనంలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అదాని సంస్థకు వాటాలమ్మాలన్న ప్రతిపాదనను వెనక్కు తీసుకోవడమే కాక, మిగిలిన వాటాల అమ్మకాలను కూడా ఆమోదించరాదు. గంగవరం పోర్టును రాష్ట్ర ప్రభుత్వమే స్వాధీనం చేసుకునే చర్యలు చేపట్టాలి. కాని పక్షంలో విశాఖపట్నం పోర్టు ఆధ్వర్యంలోకి తీసుకుని వచ్చేలాగైనా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలి. అలా కాకుండా తన నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళితే మాత్రం అది తప్పకుండా రాష్ట్ర ప్రయోజనాలకు భంగకరమే.



## ఆ వేరియంట్ వల్లే ఇండియాలో కరోనా విలయం: డబ్ల్యూహెచ్‌వో సైంటిస్ట్

న్యూఢిల్లీ,మే 09, ప్రజాపాలన ప్రతినిధి: అత్యంత వేగంగా వ్యాపించే ఆ వేరియంట్ వల్లే ఇండియాలో ఇంతటి కరోనా విలయం ఏర్పడిందని అన్నారు డబ్ల్యూహెచ్‌వో చీఫ్ సైంటిస్ట్ సౌమ్య స్వామినాథన్. ఈ వేరియంట్ వ్యాక్సిన్లనూ బోల్తా కొట్టించవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. ఏఎఫ్‌పీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాలను వెల్లడించారు. కరోనాకు చెందిన %దీ%.1.617 వేరియంటే ఈ విపత్తుకు కారణమని ఆమె స్పష్టం చేశారు. దీనిని తొలిసారి ఇండియాలోనే గతేడాది అక్టోబర్‌లో గుర్తించారు. దీనిని ఒక ప్రత్యేకమైన వేరియంట్‌గా డబ్ల్యూహెచ్‌వో కూడా ఈ మధ్య లిస్ట్ చేసింది.ఇప్పటి వరకూ కరోనా వ్యాప్తిని పెంచిన వేరియంట్లు ఎన్నో ఉన్నాయని, అందులో ఇదీ ఒకటని సౌమ్య చెప్పారు. అయితే దీనిని ఇప్పటి వరకూ ఆందోళన కలిగించే వేరియంట్‌గా మాత్రం డబ్ల్యూహెచ్‌వో గుర్తించలేదు. ఈ ముద్ర పడిందంటే ఇది ఒరిజినల్ వెర్షన్ కంటే చాలా వేగంగా వ్యాపిస్తుందని, చాలా ప్రమాదకరమైందని, వ్యాక్సిన్లనూ బోల్తా కట్టిస్తుందని అర్థం. ఇప్పటికే అమెరికా, బ్రిటన్‌లాంటి దేశాలు దీనిని ఆందోళన కలిగించే వేరియంట్‌గా గుర్తించగా.. త్వరలోనే డబ్ల్యూహెచ్‌వో కూడా గుర్తిస్తుందని సౌమ్య స్వామినాథన్ వెల్లడించారు.సహజంగా లేదా వ్యాక్సిన్ల ద్వారా వచ్చిన యాంటీబాడీలను కూడా బోల్తా కొట్టించే కొన్ని మ్యుటేషన్లు ఈ %దీ% 1.617 వేరియంట్‌లో ఉన్నాయని సౌమ్య స్వామినాథన్ చెప్పారు. అందుకే దీనిని ఆందోళన కలిగించే వేరియంట్‌గా గుర్తించవచ్చని తెలిపారు. అయితే ఈ వేరియంట్‌దే మొత్తం బాధ్యత అని చెప్పలేమని, కరోనా వెళ్లిపోయిందని బాధ్యరహితంగా తిరిగారని, అందువల్లే ఈ విపత్తు అని ఆమె అభిప్రాయపడ్డారు.


## 301 జిల్లాల్లో 20 శాతానికి పైగా పాజిటివిటీ రేటు: కేంద్రం



న్యూఢిల్లీ,మే 09, ప్రజాపాలన ప్రతినిధి:దేశంలో కరోనా విలయం కొనసాగుతున్నది. నగరాలు, పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా అంతటా ఈ మహమ్మారి విస్తరించింది. ప్రస్తుతం దేశంలోని 40 శాతం జిల్లాల్లో 20 శాతానికి పైగానే పాజిటివిటీ రేటు ఉందని కేంద్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. మొత్తం 741 జిల్లాలకుగానూ 301 జిల్లాల్లో 20 శాతం అంతకుమించి పాజిటివిటీ నమోదువుతన్నదని తెలిపింది. వాటిలో 15 జిల్లాల్లో అయితే ఏకంగా 50 శాతానికిపైగానే పాజిటివిటీ రేటు ఉందని పేర్కొన్నది.ఆ 15 జిల్లాల్లో హర్యానా జిల్లాలు నాలుగు, అరుణాచల్‌ప్రదేశ్ జిల్లాలు రెండు, రాజస్థాన్ జిల్లాలు రెండు కాగా.. మరో ఏడు జిల్లాలు ఏడు వేర్వేరు రాష్ట్రాల్లో ఉన్నాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని చంగ్లాంగ్ జిల్లాలో అత్యధికంగా 91.5 శాతం పాజిటివిటీ రేటు ఉందని, అదే రాష్ట్రంలోని దిబాన్ వ్యాలీతోపాటు పుదుచ్చేరిలోని యానాం, రాజస్థాన్‌లోని బికనీర్, పాలీ జిల్లాల్లో అత్యధిక పాజిటివిటీ రేటు నమోదవుతున్నదని వైద్యారోగ్య శాఖ వెల్లడించింది.ఇక కేరళలోని 14 జిల్లాలకుగాను 13 జిల్లాల్లో 20 శాతానికిపైగా పాటిజివిటీ రేటు నమోదువుతున్నది. హర్యానాలో 22 జిల్లాలకుగాను 19 జిల్లాల్లో, పశ్చిమబెంగాల్‌లో 23 జిల్లాలకుగాను 19 జిల్లాల్లో, ఢిల్లీలో 11 జిల్లాలకుగాను 9 జిల్లాల్లో, కర్ణాటకలో 31 జిల్లాలకుగాను 24 జిల్లాల్లో పాజిటివిటీ రేటు 20 శాతానికిపైగా ఉన్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. మహమ్మారి కట్టడి కోసం పలు రాష్ట్రాలు లాక్‌డౌన్‌లు, కర్ఫ్యూలు విధిస్తున్నా పరిస్థితి అదపులోకి రాకపోవడం ఆందోళన కలిగిస్తున్నది.

## ఏపీలో కొత్తగా 22,164 కరోనా కేసులు

అమరావతి: ఏపీలో కొత్తగా 22,164 కరోనా కేసులు నమోదు కాగా 92 మంది మృతి చెందారు. 18,832 మంది బాధితులు కరోనా నుంచి కోలుకున్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు మొత్తం 12 లక్షల 87 వేల 603 మందికి కరోనా సోకింది. 8 వేల 707 మంది మృతి చెందారు. ప్రస్తుతం 1 లక్షా 90 వేల 632 యాక్టివ్ కేసులు ఉండగా 10 లక్షల 88 వేల 264 మంది రికవరీ అయ్యారు. తాజాగా కరోనాతో గుంటూరు జిల్లాలో 12 మంది మృతి, విజయనగరం 11, విశాఖ 10, తూ.గో 9, అనంతపురం, ప.గో. జిల్లాల్లో 8 మంది చొప్పున మృతి చెందారు. నెల్లూరు 7, కర్నూలు, ప్రకాశంలో ఆరుగురు, చిత్తూరు, కృష్ణా, శ్రీకాకుళంలో ఐదుగురు చొప్పున మృతి చెందారని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ప్రకటించింది.




# సామాజిక విప్లవకారుడు, స్ఫూర్తి ప్రదాత జిలాని మాస్టారు

పొన్నూరు, మే 09, ప్రజాపాలన ప్రతినిధి:బడుగు బలహీన పేద మైనారిటీ వర్గాలకు చెందిన ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజంలో ఒక ఉన్నత స్థానం కల్పించిన సామాజిక విప్లవకారుడు జిలాని మాస్టారు అని మాజీ కౌన్సిలర్, ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ నాయకులు షేక్ షబ్బీర్ అన్నారు. భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం షాదీఖానాలో ముస్లిం యునైటెడ్ ఫ్రంట్, అంజుమన్ ఏ ఇస్లామియా కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం దివంగత జిలాని మాస్టారి సంతాపసభ జరిగింది. ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఉస్మాన్ మేస్త్రి మాట్లాడుతూ పలువురికి స్ఫూర్తి ప్రదాత అయిన జిలాని మాస్టారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. పొన్నూరు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ నాయకులు మగ్బుల్ బేగ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విషయంపై పరిపూర్ణ అవగాహన ఉన్న మేధావి జిలాని మాస్టర్ అని నివాళులర్పించారు. పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం, అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేసిన అలాంటి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. జిలాని మాస్టారు చూపిన మార్గంలో పయనించి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మహమ్మద్ గౌస్, గుండు జాని, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ పొన్నూరు మాజీ అధ్యక్షులు అమానుల్లా, మాము మెమన్ భాషా, రైలుపేట కరీముల్లా, రెయిన్బో ఖాజా, మార్కెట్ అల్లా బక్షి, తదితరులు పాల్గొని జిలాని మాస్టారికి నివాళులర్పించారు. ముఫ్తి అబ్దుల్లా బేగ్ ఆధ్వర్యంలో దువా కార్యక్రమం జరిగింది. అనంతరం ఐలాండ్ సెంటర్లో జిలాని మాస్టారి ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.



# ఆన్‌లైన్లో మద్యం అమ్మకం.. లాక్‌డౌన్‌లో ప్రభుత్వం పర్మిషన్..



న్యూఢిల్లీ, మే 09, ప్రజాపాలన ప్రతినిధి:దేశంలో కరోనా కల్లోలం సృష్టిస్తోంది. సెకండ్ వేవ్ దెబ్బకు అనేక రాష్ట్రాలు కఠిన ఆంక్షలు విధించాయి. పలు స్టేట్స్ నైట్ కర్ఫ్యూకే పరిమితమైతే.. ఇంకొన్ని రాష్ట్రాలు సంపూర్ణ లాక్‌డౌన్ అమలు చేస్తున్నాయి. కేవలం నిత్యావసరాల కొనుగోళ్లకు మాత్రమే అనుమతి ఇస్తున్నాయి. దీంతో, బార్లు, వైన్లు, పబ్బులు బంద్ అయ్యాయి. పాపం.. మందుబాబులు నాలుక తడారిపోయి నానా యాతన పడుతున్నారు. మద్యానికి అలవాటు అయిన వాళ్లు.. మద్యం ప్రియులకు తెగ ఇబ్బందిగా ఉంది. ఎన్ని రోజులైనా లాక్‌డౌన్ పెట్టుకోండి కానీ.. రోజూ ఓ గంటైనా వైన్స్ తెరవండి అంటూ ప్రభుత్వాలకు తెగ రిక్వెస్టులు పంపుతున్నారు. ఎట్టకేలకు.. మందు బాబులు అభ్యర్థనను ఓ రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకుంది. మద్యం ప్రియులకు మందు ఎంత ముఖ్యమో గుర్తించింది. అయితే, వైన్ షాపులు తెరిచేందుకు మాత్రం పర్మిషన్ ఇవ్వలేదు కానీ.. లాక్‌డైన్ ఉన్నంత కాలం ఆ రాష్ట్రంలో ఆన్‌లైన్లో లిక్కర్ హోం డెలివరీకి మాత్రం ఛత్తీస్‌గఢ్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సోమవారం నుంచే ఈ ఫెసిలిటీ అందుబాటులోకి రానుంది. ఆన్‌లైన్ లిక్కర్ ఆర్డర్ చేసేందుకు.. మద్యాన్ని హోం డెలివరీ చేసేందుకు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఓ యాప్‌ను తయారు చేసింది. 'సీఎస్ఎంసీఎల్' యాప్‌లో వివరాలు నమోదు చేసి, ఆర్డర్ చేస్తే.. ఇంటి దగ్గరికే లిక్కర్ సరఫరా చేస్తారు. ఎంచక్కా లాక్‌డౌన్‌లో ఇంట్లోనే ఉంటూ.. ఆన్‌లైన్‌లో మందు బుక్ చేసుకుంటూ.. కావలసిన సరుకు ఇంటికే తెప్పించుకుంటూ.. మందేస్తూ.. చిందేస్తూ.. ఇంట్లోనే మజా చేసేయొచ్చు అంటున్నారు. ఐడియా భలే బాగుంది కదూ. అందుకే, లాక్‌డౌన్ ఉన్నా.. లేకున్నా.. ఆన్‌లైన్ లిక్కర్ డెలివరీని కొనసాగించాలని అప్పుడే డిమాండ్లు మొదలయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఆన్‌లైన్‌లో లిక్కర్ డెలివరీ సౌకర్యం ఎప్పుడు వస్తుందో నని ఆశగా ఎదురుచూస్తున్నారు మందుబాబులు...



## భార్య పీక కోసి.. రక్తం పూసుకొని.. శవంతో సెల్ఫీ..

కడప, మే 09, ప్రజాపాలన ప్రతినిధి:చూడ ముచ్చటైన జంట. హరి వెడ్స్ మంజుల. పెళ్లి సమయంలో ఆ జంటను చూసి అంతా భలే ఉన్నారే అని సంబర పడ్డారు. ఆ నవ దంపతులు సైతం ఆనందంగా తమ దాంపత్య జీవితాన్ని స్టార్ట్ చేశారు. మొత్తం ఏడు నెలల దాంపత్య జీవితం. త్రీ మంత్స్ హ్యాపీ. దెన్ స్టార్టెడ్ ట్రబుల్స్. ఎవరి దిష్టి తగిలిందో ఏమో.. వారి కాపురంలో కల్లోలం మొదలైంది. హరిలో అనుమాన బీజం నాటుకుంది. అది మొక్కై.. మహా వృక్షమై.. అతన్ని నిలువెల్లా ఆక్రమించేసింది. ఇక అంతే, భార్యపై అనుమానంతో మొగుడు కాస్తా యముడిగా మారాడు. కడప జిల్లా బద్వేల్‌కు చెందిన హరి, తన భార్య మంజుల వేరే ఎవరితోనో అక్రమ సంబంధం పెట్టుకుందంటూ రగిలిపోయాడు. వాడెవడో తెలీదు. ఎవరితోనో ఫోన్లో మాట్లాడుతోందనే డౌట్. ఎవరితోనో ఛాటింగ్ చేస్తోందని సందేహం. నిజంగా ఆమెకు ఎవరితోనో సంబంధం ఉందనడానికి ఎలాంటి సాక్ష్యమూ లేదు. ఉన్నదల్లా.. అనుమానం ఒక్కటే. అదొక్కటి చాలదా? మనిషిని మృగంగా మార్చేయడానికి. హరి విషయంలోనూ అదే జరిగింది. అనుమానంతో.. భార్యపై అక్రమ సంబందం నెపం మోపి.. అమానుషంగా ప్రవర్తించడం మొదలుపెట్టాడు. ప్రతీ రోజూ భార్యకు టార్చరే. మొగుడు చేతిలో చిత్రహింసలే. ఇలా, కొన్ని నెలలుగా వారి ఇంట్లో గొడవలే గొడవలు. రోజూ మాదిరే శుక్రవారం రాత్రి కూడా ఆ భార్యాభర్తలు పెద్దగా గొడవపడ్డారు. కొంతసేపటికి నిద్ర పోయారు. తెల్లారేసరికి ఆమె శవమై పడుంది. భర్త చేతిలో ప్రాణాలు కోల్పోయింది. భార్యపై ఎప్పటి నుంచో అనుమానంతో కోపం పెంచుకున్న హరి.. ఆ రోజు తెల్లవారు జామున భార్యపై దారుణానికి పాల్పడ్డాడు. కాలయముడిగా మారాడు. గాఢనిద్రలో ఉన్న భార్యను కత్తితో పీకకోసి చంపేశాడు. తీవ్ర రక్తస్రావంతో మంజుల అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. భార్యను పీక కోసి చంపినా శాంతించలేదు ఆ శాడిస్టు మొగుడు. భార్య రక్తాన్ని ఒంటికి పూసుకొని ఉన్మాదిగా ప్రవర్తించాడు. రక్తపు మడుగులో పడున్న భార్య డెడ్‌బాడీతో సెల్ఫీ తీసుకుని.. పైశాచిక ఆనందం పొందాడు. వాడు మనిషా? మృగమా?విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని విచారణ చేపట్టారు. హత్యకు వినియోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. హరిని అదుపులోకి తీసుకొని.. అతనిపై కేసు నమోదు చేశారు. హరిని కఠినంగా శిక్షించాలని మంజుల కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## మహారాష్ట్రలో 51 లక్షలు దాటిన కరోనా కేసులు



ముంబై,మే 09, ప్రజాపాలన ప్రతినిధి:మహారాష్ట్రలో మొత్తం కరోనా కేసుల సంఖ్య 51 లక్షలు దాటింది. అయితే కొత్త కేసులు, మరణాల నమోదు ఆదివారం కాస్త తగ్గింది. గత కొన్ని రోజులుగా నిత్యం 50 వేలకుపైగా కరోనా కేసులు, 800కుపైగా మరణాలు రికార్డవుతున్నాయి. అయితే శనివారం నుంచి ఆదివారం వరకు కొత్తగా 48,401 కరోనా కేసులు, 572 మరణాలు నమోదయ్యాయి. దీంతో ఆ రాష్ట్రంలో మొత్తం కరోనా కేసుల సంఖ్య 51,01,737కు, మొత్తం మరణాల సంఖ్య 75,849కు పెరిగింది.మరోవైపు గత 24 గంటల్లో 60,226 మంది కరోనా రోగులు కోలుకుని ఆసుపత్రుల నుంచి డిశ్చార్జ్ అయ్యారు. దీంతో కరోనా నుంచి కోలుకున్న వారి మొత్తం సంఖ్య 44,07,818కు చేరినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో 6,15,783 యాక్టివ్ కరోనా కేసులు ఉన్నట్లు పేర్కొంది. కాగా దేశవ్యాప్తంగా కరోనా కేసులు, మరణాల్లో మహారాష్ట్ర తొలి స్థానంలో కొనసాగుతున్నది.

# మోడీ భజన ఎందుకో తెలుసులే! జగన్ కు జేఎంఎం కౌంటర్




న్యూఢిల్లీ, మే 09, ప్రజాపాలన ప్రతినిధి:కొవిడ్ కట్టడి అంశంలో ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి చేసిన ట్వీట్ వివాదం మరింత ముదురుతోంది. ప్రధాని మోడీకి సపోర్ట్ చేస్తూ.. స్వయంగా మరో రాష్ట్ర సీఎంకు కౌంటర్ ఇస్తూ.. జగన్ ట్వీట్ చేయడం జాతీయ స్థాయిలో రచ్చగా మారింది. తమ నేతను కౌంటరిస్తూ జగన్ చేసిన ట్వీట్ కు హేమంత్ సోరేన్ పార్టీ ఝార?ండ్ ముక్తి మోర్చా ఘాటుగానే స్పందించింది. మీ నిస్సహాయత గురించి దేశం మొత్తం తెలుసంటూ జగన్‌కు చురకలంటించింది. అంతేకాదు మేము కూడా నిన్ను అభిమానించి, గౌరవిస్తున్నామని, మీరు ఎల్లప్పుడూ సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నామని వ్యంగ్యంగా ట్వీట్ చేసింది. ఝార్ఖండ్ ముక్తి మోర్చా పార్టీ అధికారిక ట్విట్టర్ ఖాతాలో శనివారం ట్వీట్ చేసింది. "మీ నిస్సహాయత గురించి దేశం మొత్తం తెలుసు వైఎస్ జగన్.. అవును, మేమంతా నిన్ను ప్రేమిస్తున్నాం.. గౌరవిస్తాం.. మీరు ఎల్లప్పుడూ సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నాం" అని స్ట్రాంగ్ రిప్లయ్ ఇచ్చింది. ట్వీట్‌కు జగన్ బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ వాయిదాపడిన న్యూస్‌ను ట్యాగ్ చేసింది జేఎంఎం. శుక్రవారం పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోడీ కొవిడ్ పై మాట్లాడారు. ప్రధాని ఫోన్ సంభాషణ తర్వాత హేమంత్ సోరెన్ 'గౌరవనీయ ప్రధానమంత్రి ఫోన్ చేశారు. కేవలం ఆయన మనసులోని మాట మాత్రమే చెప్పారు. దానికి బదులు పనికొచ్చే మాటలు చెప్పి, పనికొచ్చే మాటలు వింటే బాగుండేది" అని ట్వీట్ చేశారు. హేమంత్ ట్వీట్‌ను ఆక్షేపిస్తూ ఏపీ సీఎం జగన్ ట్వీట్ చేశారు. ప్రధానిపై ఝార?ండ్ సీఎం సోరేన్ చేసిన విమర్శలను ఖండించారు. సోరేన్ వ్యాఖ్యలపై దేశంలో మరే ఏ ముఖ్యమంత్రి ఖండించలేదు. బీజేపీ ముఖ్యమంత్రులు, నేతలు కూడా కౌంటర్ ఇవ్వలేదు. ఏపీ సీఎం జగన్ మాత్రమే స్పందించారు. ప్రధాని మోడీకి.. జగన్ మద్దతు తెలపడంతో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. జగన్ పై సీబీఐ, ఈడీ కేసులున్నాయి. గతంలో ఆయన జైలుకు వెళ్లారు. ప్రస్తుతం బెయిల్ పై ఉన్నారు జగన్. జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ సీపీఐ కోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ కూడా మొదలైంది. దీంతో ఏ క్షణాన్నైనా బెయిల్ రద్దై జగన్ తిరిగి జైలుకు వెళ్లక తప్పదనే ప్రచారం జరుగుతోంది. ఇంత క్లిష్ట పరిస్థితుల్లో కేంద్రం మద్దతు ఉంటేనే జగన్ కు రాజకీయ మనుగడ సాధ్యం. అందుకే మోడీకి మోకరిల్లుతూ అడక్కుండానే జగన్ ట్విట్టర్ లో మద్దతు ఇచ్చి కేంద్రాన్ని మచ్చిక చేసుకుంటున్నారనే చర్చ జాతీయ స్థాయిలో జరుగుతోంది. సీబీఐ కేసుల నుంచి బయటపడేందుకే జగన్.. అడగకపోయినా, బీజేపీ నేతల కంటే స్పీడుగా, దూకుడుగా ప్రధాని మోడీకి అండగా నిలిచారని అంటున్నారు. దేశంలో కరోనా కల్లోలానికి కారణమంటూ అంతర్జాతీయ మీడియా మోడీని టార్గెట్ చేసింది. నిపుణులు హెచ్చరిస్తున్నా.. సెకండ్ వేవ్‌పై చేతులెత్తేశారంటూ ఏకిపారేస్తోంది. వ్యాక్సిన్ కొరతకు, ఆక్సిజన్ లోటుకు ఆయన చేతగాని తనమే కారణమంటూ కథనాలు వస్తున్నాయి. జనమంతా కరోనా దోషిగా నరేంద్ర మోడీపై దుమ్మెత్తిపోస్తుంటే.. ఏపీ సీఎం జగన్ మాత్రం ఆయన్ను ఏమీ అనొద్దంటూ వెనకేసుకు వచ్చారు. దీంతో జగన్ ట్వీట్‌పై నెటిజన్లు కూడా చరకలంటిస్తున్నారు. కరోనా ఇంత విపత్తు సమయంలోనూ ఎందుకీ మోడీ భజన అంటూ కామెంట్లు చేస్తున్నారు. వైఎస్ఆర్సీపీ అభిమానులు కూడా జగన్ వ్యాఖ్యలను తప్పుబడుతున్నారు. వ్యాక్సిన్ విషయంలో కేంద్రాన్ని మీరు నిలదీయకుండా.. అడుగుతున్న వ్యక్తులను మీరెందుకు అడ్ంగ్ంత్ంన్నార్ని చెప్పినట్టుందని వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు.

# అయిదు రాష్ట్రాల ఫలితాలు దేశానికి సంకేతాలు

31 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో కూడిన ఈ దేశం వైవిధ్యాన్ని, భిన్నత్వాన్ని గౌరవించకుండా...ఒకే దేశం, ఒకే మతం, ఒకే పార్టీ, ఒకే పన్ను, ఒకే ఎన్నిక, ఒకే మోడీ...అనే తరహాలో ఆలోచిస్తున్న బిజెపి, ఎన్‌డిఎ ప్రభుత్వం రాష్ట్రాలకు కోవిడ్ సహాయంలోనూ విమర్శలనెదుర్కొంది. ఎ.పి, తెలంగాణలతో సహా రాష్ట్రాల సమస్యల పట్ల ఇచ్చిన వాగ్దానాల పట్ల ఉపేక్ష ప్రదర్శించింది. స్థానిక బిజెపి నేతలు కూడా ముఖ్యమంత్రులను అరెస్టు చేస్తామని, తావే నిధులు ఇస్తున్నామని ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. సిబిఐ, ఇ.డి, ఎన్ఐఎ వంటి వాటిని ప్రత్యర్థి పార్టీలపై ప్రయోగిస్తున్నారు. ఇవి ప్రజలు ఆమోదించడం లేదు గనకనే రాష్ట్రాల ఎన్నికలలో బిజెపిని తిరస్కరిస్తున్నారు. నాలుగు రాష్ట్రాలు ఒక కేంద్ర పాలిత ప్రాంతం శాసనసభ ఎన్నికలు ముగిసి నూతన ప్రభుత్వాలు ఏర్పాటవుతున్నాయి. తమిళనాడు మినహా మిగిలిన రాష్ట్రాలలో వున్న ప్రభుత్వాలే తిరిగి గెలిచాయి. పుదుచ్చేరిలో ప్రభుత్వం మారినా అదే నేతలు పార్టీలు మారి కొత్త రూపంలో వచ్చారు. అన్నిటిలోకి చారిత్రాత్మకమైంది కేరళలో ఎల్‌డిఎఫ్ పునరాగమనం కాగా ఎక్కువ నాటకీయంగా కనిపించేది పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ ఘన విజయం. ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా ప్రత్యక్షంగా మకాం వేసి ఆ రాష్ట్రం కైవశం చేసుకోవడానికి శతవిధాల ప్రయత్నించినా సఫలం కాలేకపోయారు. కాంగ్రెస్, వామపక్షాలు తుడిచిపెట్టుకుపోయిన ఫలితంగా బిజెపి పెద్ద ప్రతిపక్షంగా రావడమే ఘన విజయమని ఇప్పుడు చెబుతున్నారు. వాస్తవానికి ఎన్నికలు ఎనిమిది దశల్లో జరపడంతో సహా బిజెపి శ్రుతిమించిన ఎత్తుగడలు, హిందూత్వ కార్డును ప్రయోగించడం, మోడీ రవీంద్రనాథ్ టాగూర్ వేషాలు వేయడం, తృణమూల్ నుంచి విపరీతంగా ఫిరాయింపులు ప్రోత్సహించడం ఇలాంటివన్నీ బెంగాలీలలో నిరసన పెంచాయి. మమత పాలనపై ప్రజలకు అనేక ఫిర్యాదులున్నా పక్కన పెట్టి ఆమెకే పెద్ద ఎత్తున ఓటేశారు. ఈ ద్విముఖ పోరులో కాంగ్రెస్, వామపక్షాల ఓటింగు కూడా పీల్చివేయబడింది. నందిగ్రామ్‌లో ఆమె ఓడిపోవడం, ముఖ్యమంత్రి కావడానికి ఆటంకం కాలేదు గాని అందులోని రాజకీయ సంకేతం విస్మరించరానిది. బిజెపి కి, మోడీ-షా ద్వయం దూకుడుకు, దురహంకారానికి బెంగాల్ తిరస్కరణగానే ఈ ఫలితాలను పరిగణించాల్సి వుంటుంది.

**కేరళ, తమిళనాడు ప్రత్యేకతలు**

ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్ ఒకటి తర్వాత ఒకటి వంతుల వారీగా గెలుస్తూ వచ్చిన కేరళలో నలభై ఏళ్ల వరవడిని తిరగరాసి పినరయి విజయన్ నాయకత్వంలో ఎల్‌డిఎఫ్ మళ్లీ విజయం సాధించడం, తమిళనాడులో స్టాలిన్ నాయకత్వం లోని డిఎంకె విజయభేరి మోగించడం కూడా మోడీ ప్రభుత్వ ఏకపక్ష పోకడలకు ఎదురుదెబ్బలు. రాష్ట్రాల హక్కుల కోసం జరిగే పోరాటానికి ఊతమిచ్చే విజయాలు. కేరళ దేశానికి మొదటి ప్రతిపక్ష ప్రభుత్వాన్ని ఇచ్చిన రాష్ట్రం కాగా తమిళనాడు తొలి ప్రాంతీయ పార్టీగా డిఎంకె కు పట్టం కట్టిన రాష్ట్రం. అన్నాడిఎంకె పునాదితో తను పాగా వేయాలని బిజెపి జయలలిత అనారోగ్యం నాటి నుంచి చాలా పాచికలు వేసింది. రజనీకాంత్‌ను తేవాలని ప్రయత్నించి విఫలమైంది. స్టాలిన్ ఘన విజయం సాధించగా అన్నాడిఎంకె కూడా గౌరవప్రదంగా బయిటపడటం, దాని సాయంతో బిజెపి నాలుగు స్థానాలకు పరిమితం కావడం అంచనాలకు తగినట్టే వుంది. విజయన్, స్టాలిన్ ఇద్దరూ మోడీ విధానాలపై తీవ్ర విమర్శకులే. కేరళలో విజయన్ ప్రభుత్వం రెండు సార్లు వరదలనూ నిఫా, కోవిడ్ వైరస్‌లను తట్టుకుని ప్రజలను ఆదుకోవడంలో జయప్రదమైన తీరు ప్రపంచ ప్రశంసలు పొందింది. అలాంటి చోట శబరిమలై సమస్యను ఇంకా బంగారం స్మగ్లింగ్ వంటి లేనిపోని ఆరోపణలను తెచ్చి కేంద్రం అధికారాల సహాయంతో ప్రయోజనం పొందాలని బిజెపి చేయని ప్రయత్నం లేదు. మరో వంక కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ కూడా సర్వశక్తులా సమయమూ సిపిఎం ను ఓడించడానికే వెచ్చించి అస్సాంను కూడా ఉపేక్షించారు. ఈ రెండు దాడులను తట్టుకుని ప్రకృతి వైపరీత్యాలను, కోవిడ్‌ను కూడా అధిగమించిన ఎల్‌డిఎఫ్ కు కేరళ విజయం చేకూర్చింది. బెంగాల్ ఫలితాలలో చాలా నిరుత్సాహం కలిగించిన తరుణంలో కేరళలో అసాధారణ విజయం వామపక్షాల ప్రాధాన్యతను చాటింది. ప్రత్యామ్నాయ రాజకీయాలకు ఊపిరిపోసింది. కేరళ, తమిళనాడు ఫలితాలతో దక్షిణాదిన బిజెపి విజయం సాధించడం దుస్సాధ్యమని తేలింది. ఇదే సమయంలో ఎ.పి, తెలంగాణ ఉప ఎన్నికలలో బిజెపి డిపాజిట్లు కోల్పోయింది కూడా. ఒక్క పుదుచ్చేరిలో మాత్రం కాంగ్రెస్ నుంచి వచ్చిన కొత్త, పాత ఫిరాయింపుదార్ల కూటమిలో భాగం సంపాదించింది.

**మతపరమైన విభజన**

అస్సాంలో బిజెపి, ఎన్‌డిఎ అధికారం నిలబెట్టుకున్నా కాంగ్రెస్ నాయకత్వం లోని కూటమి గట్టిపోటీనే ఇచ్చింది. బెంగాల్‌లో బెడిసికొట్టిన హిందూ జాతీయవాద వ్యూహం సిఎఎ, విదేశీ చొరబాట్ల ప్రచారంతో కూడిన మత పరమైన ఉద్వేగాల వ్యూహం అస్సాంలో అక్కరకు వచ్చింది. అయితే అక్కడ కూడా ఎజిపి తో కలసి మాత్రమే విజయం సాధ్యమైందని గుర్తుంచుకోవాలి. మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే అస్సాంలో బిజెపి ని ఎదుర్కోవడానికి కాంగ్రెస్‌లో బలమైన నాయకులు లేకపోవడం, దాని వ్యూహాత్మక తప్పిదాలు, ఎఐఎంఎల్ నాయకుడైన పరిమళ వ్యాపారి అజ్మల్ ముఖ్యమంత్రి కాకుండా అడ్డుకోవాలన్న మత ప్రచారం కూడా పనిచేశాయి. బెంగాల్‌లో, అస్సాంలో మత ప్రాతిపదికన జరిగిన ప్రచారం పర్యవసానాలు దేశానికి మరీ ముఖ్యంగా తూర్పు ఈశాన్య భారతానికి ఆందోళనకర సంకేతాలే. మమత విజయంతో పాటే బెంగాల్‌లో పెరిగిన హింసాత్మక ఘటనలు ఇందుకొక హెచ్చరికగా వున్నాయి. వీటిని దేశ విభజన నాటి మత మారణహోమంతో పోల్చిన బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా మాటల్లో ఈ హెచ్చరిక దాగి వుంది. నిజంగానే దేశ విభజన సమయంలో అతి భయానకమైన హత్యాకాండ చూసిన రాష్ట్రాల్లో బెంగాల్ ఒకటి. కాని వామపక్షాల ముప్పై ఏళ్ల పాలనలో ఆ ఊసే అందరూ మర్చిపోయేంత మత సామరస్యం విలసిల్లింది. ఇప్పుడు బిజెపి పెద్ద ప్రతిపక్షంగా రాగానే వాటిని గుర్తుచేయడం యాదృచ్ఛికం కాదు. బిజెపి కి హిందూత్వకు వ్యతిరేకంగా తను ముస్లిం కార్డు ప్రయోగించిన మమత విధానాలు కూడా ఈ పరిస్థితిని తీవ్రం చేస్తాయి. బెంగాల్‌లో ఘోరంగా దెబ్బతిన్న వామపక్షాలు కూడా సమీక్ష చేసుకుని సరైన పాఠాలు తీసుకోవలసి వుంది.

**రాష్ట్రాలలో పారని మోడీత్వ !**

మొత్తంపైన బిజెపి కేంద్రంలో పాలిస్తున్నా రాష్ట్రాలకు వచ్చేసరికి అంత స్థాయిలో ప్రభావం చూపలేకపోతున్నదని ఈ ఫలితాలతో మరోసారి స్పష్టమైంది. పార్లమెంటులో 303 స్థానాలు లేదా యాభై అయిదు శాతం పొందిన బిజెపి రాష్ట్రాలలోని 4 వేల పైచిలుకు అసెంబ్లీ స్థానాలలోనూ కేవలం 1400 లేదా ముప్పై శాతం కూడా దాటలేకపోతున్నది. అత్యధిక స్థానాలున్న శాసనసభల్లో మహారాష్ట్ర కోల్పోయాక కేవలం యు.పి లో మాత్రమే ఆ పార్టీ పాలన చేస్తున్నది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లలో ప్రాంతీయ పార్టీలే పాలిస్తున్నాయి. ఇదే సమయంలో బిజెపి పాలిత యు.పి, గుజరాత్, కర్ణాటకలలో జరిగిన స్థానిక ఎన్నికలలోనూ ప్రతిపక్షాలకు హెచ్చుగానే స్థానాలు రావడం గమనార్హం. ఆఖరుకు మోడీ ప్రాతినిధ్యం వహించే వారణాసి లోనూ సమాజ్‌వాది పార్టీకి అత్యధిక స్థానాలు వచ్చాయి. 31 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో కూడిన ఈ దేశం వైవిధ్యాన్ని, భిన్నత్వాన్ని గౌరవించకుండా...ఒకే దేశం, ఒకే మతం, ఒకే పార్టీ, ఒకే పన్ను, ఒకే ఎన్నిక, ఒకే మోడీ...అనే తరహాలో ఆలోచిస్తున్న బిజెపి, ఎన్‌డిఎ ప్రభుత్వం రాష్ట్రాలకు కోవిడ్ సహాయంలోనూ విమర్శలనెదుర్కొంది. ఎ.పి, తెలంగాణలతో సహా రాష్ట్రాల సమస్యల పట్ల ఇచ్చిన వాగ్దానాల పట్ల ఉపేక్ష ప్రదర్శించింది. స్థానిక బిజెపి నేతలు కూడా ముఖ్యమంత్రులను అరెస్టు చేస్తామని, తావే నిధులు ఇస్తున్నామని ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. సిబిఐ, ఇ.డి, ఎన్ఐఎ వంటి వాటిని ప్రత్యర్థి పార్టీలపై ప్రయోగిస్తున్నారు. ఇవి ప్రజలు ఆమోదించడం లేదు గనకనే రాష్ట్రాల ఎన్నికలలో బిజెపిని తిరస్కరిస్తున్నారు. ఈశాన్యాన చిన్న రాష్ట్రాలు ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ వంటివి మినహాయిస్తే యు.పి, గుజరాత్ మాత్రమే గతసారి బిజెపి గెలవగలిగింది. మధ్యప్రదేశ్, కర్ణాటక ఫిరాయింపుల తర్వాత తెచ్చుకుంది. బీహార్, హర్యానా, అస్సాం, త్రిపుర వంటివి ప్రాంతీయ పార్టీల తోడ్పాటుతోగాని పాలించలేని పరిస్థితి. అఖిల భారతం తమ అధీనంలోకి వచ్చేసిందని అశ్వమేధయాగం తర్వాత రాజసూయమే మిగిలిందని అనుకున్నది కాస్తా ప్రతి రాష్ట్రం బిజెపి కి సవాలుగానే మారుతున్నది. రైతాంగ ఉద్యమం, ప్రైవేటీకరణ ఆర్థిక క్షీణత, నిరుద్యోగం, అధిక ధరలు, కోవిడ్‌పై పోరులో వైఫల్యం, తగ్గని కరోనా సెకండ్ వేవ్ మరింత తక్షణ సమస్యలవుతాయి.

**మమత చుట్టూ చర్చ అర్థరహితం**

అయిదు రాష్ట్రాల ఫలితాల తర్వాత బిజెపి ఏకపక్ష పోకడలకు, మోడీ విధానాలకు వ్యతిరేకంగా ప్రతిపక్ష వేదిక గురించిన చర్చ మీడియాలో పెరుగుతున్నది. అయితే ఉద్దేశపూర్వకంగా మమత చుట్టూ ఈ చర్చ నడిపిస్తున్నారు. ఆమె గతంలోనూ అధికారంలో వున్నారు. ప్రధాని కావాలని ఆరాటపడ్డారు కూడా. మాయావతి, జయలలిత కూడా ఆ విధంగా ఆశపడిన వారే. అయితే విజయాలతో పాటు ఆయా నాయకుల విశ్వసనీయత, విధానాల సమంజసత్వం, సమతుల్యత వంటివన్నీ ప్రభావం చూపిస్తాయి. ఖచ్చితమైన ప్రజాస్వామ్య లౌకిక విలువలు సమాఖ్య తత్వం, దేశ సార్వభౌమత్వం ప్రజానుకూల ఆర్థిక విధానాలు వంటివి కొలబద్దలుగా వుంటాయి. ప్రాంతీయ పార్టీలే బిజెపిని ఓడించగలవనే పల్లవి అదేపనిగా వినిపిస్తున్నా వైసిపి, టిడిపి, టిఆర్‌ఎస్, బిజెడి, జెడిఎస్ వంటి పార్టీలు బిజెపి ని విధానపరంగా వ్యతిరేకించేందుకు సిద్ధం కావడం లేదు. రకరకాల పిల్లిమొగ్గలు వేస్తున్నాయి. మరికొన్ని ప్రాంతీయ పార్టీలు ఏకంగా ఎన్‌డిఎ లోనే వున్నాయి. వీటి పరిమితులను గురించి సిపిఎం వంటి పార్టీలు గతంలోనే స్పష్టంగా చెప్పాయి కూడా. ఈ పూర్వరంగంలో కేవలం ప్రాంతీయ జాతీయ జపం ఒక్కటే తీరం చేర్చదు. తనే ఇప్పటికీ పెద్ద జాతీయ పార్టీనని భావించే కాంగ్రెస్ బాగా బలహీనపడటవేం గాక అధ్యక్షుడిని కూడా ఎన్నుకోలేని దుస్థితిలో వుంది. కనుక రాష్ట్రాలలో ప్రజల తీర్పులు బిజెపి కి పగ్గం వేస్తున్నా కొన్ని ప్రాంతీయ పార్టీల అవకాశవాదాలు, కాంగ్రెస్ బలహీనత అది పబ్బం గడుపుకు నేందుకు అవకాశమిస్తున్నాయి. ప్రజా ఉద్యమాలు, ప్రత్యామ్నాయ రాజకీయాల ద్వారానూ రాబోయే ఎన్నికలలో బిజెపి ని మరింత దీటుగా ఎదుర్కోవడం ద్వారానూ ఈ పరిస్థితిని మార్చవలసి వుంటుంది. అయిదు రాష్ట్రాల తీర్పు ఆ విధమైన చర్చకు దారితీస్తే మంచిది.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# సోయా పాలు ఎంతో మేలు

నానాటికీ పెరిగిపోతున్న వ్యాధుల్ని గమనిస్తే, ఆహార పానీయాల్లో పోషకాలే కాదు, ఔషధ గుణాలు కూడా ఉండడం ఎంతో అవసరమని బోధపడుతుంది. అలాంటి వాటిలో సోయా పాలకు అత్యున్నత స్థానం ఉంది. సోయాబీన్ పాలు ఆవుపాల కన్నా, గేదెపాల కన్నా శ్రేష్ఠమైనవే కాక చాలా చవక కూడా. పాలఫ్యాక్టరీలు పంపిణీ చేసే హెూమోజినైజ్డ్ పాలతో పోలిస్తే సోయాబీన్ పాలు ఎంతో మెరుగు. ఈ పాలలో మన శక్తికీ, స్వస్థతకూ ఉపకరించే ఇనుము, ఫాస్ఫరస్, నియాసిన్, విటమిన్-సి ఎంతో అధిక శాతంలోనూ, మన రక్త ప్రసరణ వ్యవస్థకు హానికలిగించే కొవ్వు చాలా తక్కువ శాతంలో ఉన్నాయి.

మాంసకృత్తులు పుష్కలం

ఒక కప్పు ఎండు సోయాబీన్లలో 240 గ్రాముల మాంసకృత్తులు లభిస్తాయి. మేకమాంసంలో 225, కాలేయంలో 180, చేపల్లో 175 గ్రాములు, జున్నులో 170, కోడిమాంసంలో 350 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి. అంటే మాంసాహారం కన్నా సోయాబీన్ చాలా శ్రేష్ఠం. పైగా చవక. మన శరీరానికి అవసరమైన 14 అమినో ఆమ్లాలలో 10 ఆమ్లాలు సోయాలో లభిస్తాయి. సోయాబీన్ పాలతో, ఆవుపాలతో చేసుకునే వంటకాలంటిన్నింటినీ, టీ, కాఫీ, పెరుగు, మజ్జిగ, పన్నీరు, మిల్క్‌షేక్స్, ఐస్‌క్రీమ్, స్వీట్లు, బిస్కట్లు, కేకుల వంటివి చేసుకోవచ్చు. సోయాబీన్ పాలు, అధికరక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, మధుమేహం, కీళ్లనొప్పులు, ఆస్తమా, బ్రోంకైటిస్, సైనసైటిస్ సమస్యలు ఉన్నవారు కూడా ఈ పాలను నిస్సంకోచంగా వాడవచ్చు.

సోయా పాల తయారీ ఇలా

ఒక కిలో సోయాబీన్లతో 8 లీటర్ల సోయా పాలు తయారవుతాయి. ఈ లెక్కన మీకు కావలసిన పాలకు సరిపోయే సోయాబీన్లు తీసుకోండి. తెల్లని సోయాబీన్ల కన్నా గోధుమ రంగు సోయాబీన్లను వినియోగించి తయారు చేసిన పాలు నాణ్యంగానూ, రుచిగానూ ఉంటాయి. మీరు తీసుకున్న సోయాబీన్లకు 5 రెట్ల పరిమాణంలో మంచినీళ్లు తీసుకుని వాటిని 8 గంటల పాటు నానబెట్టాలి. ఉదయం నీటిని ఒంచివేసి మంచినీళ్లతో బీన్సును మరో రెండు సార్లు శుభ్రం చేయాలి. నానబెట్టిన తరువాత పరిమాణంలో అవి రెట్టింపు అవుతాయి.

నానబెట్టిన బీన్సుకు మూడు రెట్ల పరిమాణంలో నీరు తీసుకుని బాగా మరగించాలి. అందులో కప్పు బీన్సుకు, ఒక టీ స్పూను చొప్పున సోడా ఉప్పు కలపాలి. ఆ తరువాత మరుగుతున్న నీళ్లలోనే బీన్సును తటాలున వేసి అయిదు నిమిషాలు నాననివ్వాలి. ఆ తరువాత నీటిని ఒంచివేసి బీన్సును మళ్లీ వేడినీటితో కడగాలి. మళ్లీ మరిగించిన నీటిలో సోడా ఉప కలిపి అందులో బీన్సును వేసి మరో అయిదు నిమిషాలు నాననివ్వండి. మరోసారి వేడి నీటితో బీన్సును శుభ్రం చే యాలి. పై విధంగా శుభ్రం చేసిన ఒక కప బీన్సుకు నాలుగు లేక ఐదు కప్పుల మరుగుతున్న నీటిని కలపాలి. ఆపైన మిక్సీలో వేసి నాలుగు నిమిషాల పాటు అత్యధిక వేగంతో రుబ్బాలి. మిక్సీ పాత్ర పరిమాణాన్ని బట్టి, మీరు నానబె ట్టిన బీన్సు మోతాదును బట్టి ఈ ప్రక్రియను నాలుగైదు సార్లు చేయవలసి రావచ్చు. ఇప్పుడు పల్చని గుడ్డను నాలుగైదు పొరలుగా వేసి సోయాగుజ్జును వడగట్టండి. వడగట్టిన తరువాత పాత్రలో మిగిలే ద్రవమే సోయా పాలు. గుడ్డ మీద మిగిలిన గుజ్జు వ్యర్థ పదార్థం కాదు. అందులో శరీరానికి అవసరమైన ఎన్నో పోషకాలు ఉంటాయి. ఈ గుజ్జుతో వడలు, దోశలు, మురుకుల్లాంటివి చేసుకోవచ్చు. తయారైన సోయాబీను పాలను రెట్టింపు పరిమాణంలో ఉన్న పాత్రలో పోసి, గరిటెతో తిప్పుతూ, 15 నిమిషాలు అ?ధిక వేడితో కాచి, ఆ తరువాత మరో 7 నిమిషాలు సన్నని సెగలో వేడి చేయాలి. ఈ ప్రక్రియకు పాలు పొంగకుండా కాచే పాత్రను కూడా వాడవచ్చు. ఈ పాలను ప్రతి వ్యక్తీ రోజుకు ఒక లీటరు చొప్పున వాడితే, పోషక లోపాలవల్ల వచ్చే వ్యాధులన్నింటినీ నిరోధించవచ్చు.

ఔషధ గుణాలు అపారం

సోయాబీన్ పాలలో అనేక ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. సోయాబీను పాలు స్త్రీల నెలసరి సమస్యలను, స్త్రీల నెలసరి ముగింపు సమస్యలను, వక్షోజ క్యాన్యర్లను, స్త్రీ జననాంగ క్యాన్సర్లను నివారిస్తాయి. సోయాలో ఉన్న లెసితిన్ అనే పదార్థం కొలెస్ట్రాల్‌ను తగ్గించడంతో పాటు, గుండె గోడలకు పట్టిన గారను తొలగిస్తుంది. ప్రతినిత్యం సోయాపాలను ఉపయోగిస్తే 50 శాతం ఆరోగ్య సమస్యలను దరిచేరకుండా చేసుకోవచ్చు.



## మందార మహిమ



నెల రోజుల పాటు రోజూ మూడు పూటలా మందార పూలను తలపై రుద్దుతూ ఉంటే పేను కొరుకుడు సమస్య తొలగిపోతుంది.

మందార చెట్టు వేరును నూరి, నువ్వుల నూనె కలిపి సేవిస్తే, స్త్రీలలోని అధిక రక్తస్రావ సమస్య తొలగిపోతుంది. లేదా మూడు పూలను కొద్దిగా నేతిలో వేయించి తీసుకున్నా రకస్రావం తగ్గుతుంది.

పూల రసానికి సమానంగా చక్కెర కలిపి పానకంలా వండి, మూడు స్పూన్‌ల చొప్పున రోజుకు మూడు సార్లు తాగితే మూత్ర విసర్జనలో ఇబ్బంది తొలగిపోతుంది. , మంట, చురుకు తగ్గిపోతాయి.

పరగడుపున, రోజూ నాలుగు పూల చొప్పున 2 ఏళ్ల పాటు నమిలి మింగుతూ ఉంటే తెల్ల మచ్చలు తగ్గుతాయి.

మందార ఆకులకు సమానంగా నువ్వుల నూనె కలిపి తైలం తయారు చేసుకుని తలకు రాస్తూ ఉంటే చుండ్రు సమస్య ఉండదు.

ఒక స్పూను ఎండించిన పూలచూర్ణాన్ని పాలల్లో కలిపి రెండు పూటలా తీసుకుంటే బలహీనత తొలగి రక్తపుష్టి కలుగుతుంది.

ఆకుల కషాయంతో సిఫిలిస్ పుండ్లను కడుగుతూ ఉంటే క్రమంగా అవి మానిపోతాయి.

# చిన్నదే కానీ ఆరోగ్యానికి ఎంత మంచిదో...



మసాలాల్లో లవంగాలు ఎంతో ముఖ్యమైనవి. వీటివల్ల ఆరోగ్య ప్రయోజనాలెన్నో ఉన్నాయి. ఇవి జీర్ణక్రియలో సహాయపడతాయి. రోగనిరోధకశక్తిని పెంచుతాయి. మధుమేహాన్ని నియంత్రిస్తాయి. ఇలా చెప్పుకుంటూ పోతే బోలెడు లాభాలు ఉన్నాయి.

వంద గ్రాముల లవంగాల్లో 65 గ్రాముల కార్బోహైడ్రేట్లు, ఆరు గ్రాముల ప్రొటీన్లు, 13 గ్రాముల టోటల్ లిపిడ్స్, 2 గ్రాముల చక్కెర, 33 గ్రాముల డయటరీ ఫైబర్స్ ఉన్నాయి. ఇక ఖనిజాల విషయానికి వస్తే క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్ఫరస్, సోడియం, జింకులు లవంగాల్లో పుష్కలంగా ఉన్నాయి. విటమిన్-సి, రిబోఫ్లేవిన్, నియాసిన్, ఫోలేట్, విటమిన్-బి6, విటమిన్-బి12, విటమిన్-ఎ, ఇ, డి, కెలు వీటిల్లో ఉన్నాయి.

లవంగాల వల్ల జీర్ణక్రియ బాగుంటుంది. జీర్ణశక్తి సమస్యలు తలెత్తినపుడు నూనె లేకుండా లవంగాలను వేగించి పొడి చేసి తేనెలో వేసుకుని తీసుకుంటే మంచిది.

గ్యాస్ట్రిక్ సమస్యలను ఇవి తగ్గిస్తాయి.

యాంటీబ్యాక్టీరియల్ సుగుణాలు వీటిల్లో ఉన్నాయి. కలరాకు కారణమైన బాక్టీరియాపై లవంగాలు శక్తివంతమైన ప్రభావం చూపుతాయి.

క్యాన్సర్‌ను అడ్డుకునే గుణాలు ఉన్నాయి. ప్రారంభదశలో ఉన్న ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను నిరోధించడంలో లవంగాలు సహాయపడతాయని వైద్య పరిశోధనల్లో వెల్లడైంది.

లవంగాల్లో భారీగా యాంటాక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కాలేయాన్ని కాపాడతాయి.

మధుమేహ నియంత్రణలో కూడా లవంగాలు బాగా పనిచేస్తాయి.

లవంగాల్లోని ఫ్లెవోన్స్, ఐసోఫ్లెవోన్స్, ఫ్లేవనాయిడ్స్ ఎముకల దృఢత్వాన్ని పరిరక్షిస్తాయి.

లవంగాల్లో రోగనిరోధకశక్తిని పరిరక్షించే సుగుణాలు ఉన్నాయి ఇవి శరీరంలో తెల్లరక్తకణాలను పెంచడం ద్వారా రోగనిరోధకశక్తిని పెంచుతాయి.

యాంటిఇన్‌ఫ్లమేటరీ, పెయిన్‌కిల్లింగ్ గుణాలు కూడా లవంగాల్లో ఉన్నాయి.

దంత సంబంధమైన జబ్బులను సైతం నివారిస్తాయి. పంటి నొప్పితో బాధపడుతున్నప్పుడు కూడా లవంగాలు వాడతారు. అలాగే నోటిదుర్వాసన తలెత్తకుండా ఉండేందుకూ లవంగాలు వాడతారు.

బాగా తలనొప్పి ఉంటే లవంగాలు తింటే తగ్గుతుంది. కొన్ని లవంగాలు తీసుకుని కాస్త రాళ్ల ఉప్పుతో కలిపి పేస్టులా చేయాలి. ఆ మిశ్రమాన్ని ఒక గ్లాసు పాలల్లో కలిపి తాగితే తలనొప్పి నుంచి వెంటనే ఉపశమనం లభిస్తుంది.

# అశ్వగంధతో యవ్వన పుష్టి

అశ్వగంధ వేళ్లను ముక్కలుగా చేసి, వాటిని నేతిలో వేసి కాచి, ఆ నేయిని పూటకు రెండు తులాల మోతాదులో ప్రతి రోజూ మూడు పూటలా తీసుకున్నా లేదా ఆ నేతిని అన్నంలో కలిపి తింటూ ఉన్నా, కీళ్ల నొప్పులు, నడుము నొప్పి తగ్గుతాయి. నరాలు శక్తివంతమవుతాయి.

అశ్వగంధ చూర్ణాన్ని వెన్నపూసలో కలిపి, ప్రరోజూ ఉదయం, సాయంత్రం సేవిస్తూ ఉంటే, జుత్తుకు సంబంధించిన పలు సమస్యలు తొలగిపోతాయి. వెంట్రుకల్లోని పెళుసుదనం పోయి, మృదువుగా మారడంతో పాటు ఒత్తుగా పెరుగుతాయి.

ప్రతి ఏటా రెండు మాసాల పాటు అశ్వగంధ చూర్ణాన్ని వాడితే, చక్కని ఆరోగ్యంతో పాటు, నిండు యవ్వనం వారి సొంతమవుతుంది.

అశ్వగంధ చూర్ణానికి సమానంగా దానిమ్మ చూర్ణం పొడిని సమానంగా కలిపి, భోజనం తర్వాత ఒక స్పూను పొడి తేనెతో కలిపి నెలరోజుల పాటు తీసుకుంటే వీర్యవృద్ధి కలుగుతుంది.

4 గ్రాముల అశ్వగంధ చూర్ణాన్ని తేనె, నెయ్యితో కలిపి పాలతో తీసుకుంటూ ఉంటే వృద్ధాప్యంలో కూడా శరీరం పుష్టిని పొందుతుంది.

ఒక తులం అశ్వగంధ చూర్ణాన్ని నెయ్యి, చక్కెరతో కలిపి సేవిస్తూ, ఆ పైన కప్పు పాలు తాగితే చక్కని నిద్ర పడుతుంది.

అశ్వగంధ చూర్ణాన్ని పాలు, నువ్వులనూనె, నెయ్యి, గోరువెచ్చని నీరు వీటిలో ఏదో ఒక దానితో సేవిస్తూ ఉంటే బాగా బక్కచిక్కిన పిల్లలు సైతం బలంగా తయారవుతారు.

రెండు స్పూన్ల చూర్ణాన్ని పాలతో తీసుకుంటే, పసిపిల్ల తల్లులకు పాలు వృద్ధి అవుతాయి.

అశ్వగంధ చూర్ణం, శుద్ధి చేసిన పటిక సమపాళ్లలో తీసుకుని కలిపి, ఒక స్పూను మోతాదులో రోజుకు రెండు సార్లు రుతు సమయంలో తీసుకుంటే తెల్లబట్ల తగ్గుతుంది.



# కపాలం కృత్రిమంగా!

పుర్రె ఎముక నష్టపోతే కృత్రిమంగా భర్తీ చేసే వీలుంది. ఇందుకోసం అత్యాధునిక సాంకేతిక చికిత్సలెన్నో అందుబాటులోకి వచ్చాయి. మరి మెదడు కూడా గాయపడితే? ఇందుకూ సమర్థమైన చికిత్సలున్నా వాటిని సాధ్యమైనంత త్వరగా అందిస్తేనే ఫలితం ఉంటుంది. లేదంటే తిరిగి సరిదిద్దలేనంత నష్టం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు న్యూరో సర్జన్ డా.విజయ సారధి.

పుర్రె ఎముక పునర్నిర్మాణం

పుర్రె చిన్న చిన్న ఎముకలతో తయారై ఉంటుంది. ప్రమాదాల్లో తలకు దెబ్బ తగిలినప్పుడు వీటిలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఎముకలు దెబ్బతినవచ్చు. ఈ ఎముకలు చిట్లడం, విరగటం లేదా తిరిగి అతికించడానికి వీలులేనంతగా ముక్కలవటం జరుగుతూ ఉంటుంది. ఇలా పుర్రెకు తగిలే దెబ్బలు 4 రకాలుగా ఉంటాయి.

లీనియర్ ఫ్రాక్చర్స్: పుర్రె ఎముక సన్నని గీతలా చిట్లుతుంది.

డిప్రెసడ్ ఫ్రాక్చర్: కొన్ని ప్రమాదాల్లో పుర్రె ఎముక కొంత భాగం మెదడులోకి నొక్కుకుపోతుంది. ఇలాంటప్పుడు వైద్యులు మెదడులోకి నొక్కుకుపోయిన ఎముకల్ని పైకిలేపి యథాస్థానంలో కూర్చోబెడతారు.

డయాస్టాటిక్ ఫ్రాక్చర్: పుర్రెలో ఎముకలు అతుక్కున్న ప్రదేశంలో బీటలు ఏర్పడతాయి.

బేసిలార్ ఫ్రాక్చర్: పుర్రె ఎముక విరుగుతుంది. లేదా అతికించే వీలు లేనంతగా ఛిద్రమైపోతుంది.

ఇలా పుర్రె ఎముకలకు జరిగే నష్టం 5 సెంటీమీటర్లకంటే తక్కువగా, తల వెంట్రుకలు కప్పి ఉంచే ప్రదేశంలో ఉంటే ఆ ప్రదేశాన్ని చర్మంతో కప్పి సరిదిద్దవచ్చు. ఎముక నష్టం జరిగిన ప్రదేశం నుదుటి మీద ఉన్నా, 5 సెం.మీకంటే ఎక్కువ ఎముక నష్టం జరిగినా ప్రదేశాన్నిబట్టి పుర్రె ఎముకను రకరకాల పద్ధతుల్లో భర్తీ చేస్తూ ఉంటారు.

బోన్ సిమెంట్: పుర్రె ఎముక చిట్లిన సందర్భంలో, చిన్న చిన్న ప్రదేశాలను పూడ్చటానికి బోన్ సిమెంట్ ఉపయోగిస్తారు. అయితే ఎక్సోథర్మిక్ రియాక్షన్ ఫలితంగా పూత పూసిన ప్రదేశంలో బోన్ సిమెంట్ ఓ పొరలా మారి గట్టిపడుతుంది. అయితే ఈ క్రమంలో విడుదలయ్యే వేడి వల్ల మెదడు దెబ్బతినే ప్రమాదమూ ఉంటుంది. కాబట్టి బోన్ సిమెంట్‌ను పుర్రె ఎముక పైపూతగా వాడటమే మేలు.

పక్కటెముకలతో: వంపు తక్కువగా ఉండే పుర్రె భాగాల్లో ఎముక విరిగి పనికిరాకుండాపోతే ఆ ప్రదేశాన్ని భర్తీ చేయటం కోసం పక్కటెముకలను ఉపయోగిస్తారు. పక్కటెముకలు పుర్రె ఎముకల్లా చదునుగా ఉండటమే ఇందుకు కారణం. పుర్రెలో భర్తీ చేయవలసిన ప్రాంతంలో పక్కటెముకను వరుసగా పేర్చి గ్రాఫ్టింగ్ చేస్తారు. ఈ రకమైన సర్జరీ ఎంతో శ్రమతో కూడుకున్నది. ఇందుకు 10 నుంచి 12 గంటల సమయం పడుతుంది. ఈ సర్జరీలో ఉండే ప్రధాన ప్రతికూలత.. పక్కటెముకల్ని సేకరించేటప్పుడు కొన్ని సందర్భాల్లో ఊపిరితిత్తులు దెబ్బతినవచ్చు.

టైటానియం మెష్: అవసరమైనంత మేర మెష్‌ను కత్తిరించుకుని కోల్పోయిన ఎముక ప్రదేశంలో అమరుస్తారు. 5 సెంటీమీటర్ల ఎముక నష్టపోతే ఆ ప్రదేశాన్ని చర్మంతో కప్పి సరిచేయవచ్చు. అలా చేసినప్పుడు ఎముక ఉండదు కాబట్టి ఆ ప్రదేశంలో సొట్ట ఏర్పడుతుంది. ఇలా తల మీద వెంట్రుకలుండే ప్రాంతంలో సొట్ట ఏర్పడినా కనిపించదు కాబట్టి ఇబ్బంది ఉండదు. అదే నుదుటిపై అయితే చూడటానికి బాగుండదు కాబట్టి అలాంటి ప్రదేశాలను భర్తీ చేయటానికి మెష్‌ను ఉపయోగిస్తారు. అయితే అవసరమైనంత కోణంలో వంగకపోవటం టైటానియం మెష్‌కి ఉన్న ప్రధాన ప్రతికూలత. అలాగే మెష్‌ను బిగించటానికి స్క్రూలను ఉపయోగించరు కాబట్టి కొన్నిసార్లు మెష్ ఊడి చర్మం బయటికి చొచ్చుకునివచ్చే అవకాశాలూ ఉంటాయి.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం 'పీక్ టెక్నాలజీ'

మిగతా కృత్రిమ ఎముకలతో పోలిస్తే పీక్ టెక్నాలజీతో తయారైన కృత్రిమ పుర్రె ఎముకల్లో ప్రతికూలతలు తక్కువ. ఎక్కువ విస్తీర్ణంలో, వంపు కలిగిన ప్రాంతంలో పుర్రె ఎముక నష్టపోయినప్పుడు ఈ అత్యాధునిక సాంకేతిక పర్జ్ఞానాన్ని అనుసరిస్తారు. 'పాలీ ఇథైల్ ఈథర్ కీటోన్' (పీక్) అనే లోహంతో తయారైన ప్లేట్‌ను నష్టపోయిన పుర్రె ఎముక ప్రాంతంలో అమర్చి స్క్రూలతో బిగిస్తారు. ఇందుకోసం మొదట పుర్రెను సిటి స్కాన్ చేసి కృత్రిమ అవయవాలు తయారుచేసే స్విట్జర్లాండ్‌లోని కంపెనీకి పంపిస్తారు. అక్కడ 3డి టెక్నాలజీ సహాయంతో పుర్రె ఎముక రూపాన్ని అంచనా వేసి పీక్ లోహంతో ప్లేట్‌ను తయారుచేసి పంపిస్తారు. అలా తయారైన ప్లేట్‌ను పుర్రెకు అమర్చి స్క్రూలతో బిగిస్తారు.

ఇది ఎంతో తేలికైనది, దృఢమైనది, దుష్ప్రభావాలూ ఉండవు.

శరీరం కూడా దీన్ని రిజెక్ట్ చేయదు. కాబట్టి అందుకు అవసరమైన మందులు వాడాల్సిన అవసరం ఉండదు.

ఎమ్ఆర్ఐ ఆర్టిఫాక్ట్స్ కనిపించవు. అంటే ఇతరత్రా కృత్రిమ ఎముకలు వాడితే ఎమ్ఆర్ఐ తీసినప్పుడు అవి నీడల్లా కనిపిస్తూ రోగ నిర్ధారణకు అడ్డుపడతాయి. పీక్ మెటల్ ఎమ్ఆర్ఐలో కనిపించదు.

స్క్రూలు బిగిస్తారు కాబట్టి ప్లేట్ జరుగుతుందనే భయం ఉండదు.

3డి టెక్నాలజీ ఉపయోగిస్తారు కాబట్టి కొలతలు కచ్చితంగా ఉంటాయి. పుర్రెలోని ఖాళీ ప్రదేశంలో కరెక్టుగా ఇమిడిపోతుంది.

బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినప్పుడు కూడా!

బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినప్పుడు మెదడు వాచిపోతుంది. దాంతో పుర్రె లోపలి ప్రదేశంలో మెదడు ఇమడలేక పుర్రె అడుగున ఉండే ఫొరామెన్ మాగ్నమ్ అనే రంధ్రం గుండా బయటకు వచ్చే ప్రయత్నం చేస్తుంది. అప్పుడు శ్వాస, రక్తపోటులను నియంత్రించే మెదడులోని కీలక భాగాలు ఒత్తిడికి గురై ప్రాణాలే పోయే పరిస్థితి నెలకొంటుంది. ఈ పరిస్థితిని చక్కదిద్దాలంటే మెదడు మీద ఒత్తిడి తొలగించాలి. ఇందుకోసం వైద్యులు పుర్రె ఎముకలో కొంత భాగాన్ని తొలగించి పొట్ట ప్రదేశంలో తాత్కాలికంగా అమరుస్తారు. ఎముక తొలగించటంతో మెదడు మీద ఒత్తిడి తొలగి చికిత్స సులువవుతుంది. పరిస్థితి చక్కబడిన తర్వాత పొట్టలో ఉంచిన ఎముకను తిరిగి యధాస్థానంలో అమరుస్తారు. అన్ని సందర్భాల్లో ఇది వీలుకాకపోవచ్చు. పొట్టలో అమర్చిన ఎముకలో ఇన్‌ఫెక్షన్ రావొచ్చు. ఎముక కుంచించుకుపోయి ఖాళీని భర్తీ చేయలేకపోవచ్చు. అలాంటప్పుడు కూడా కృత్రిమ ఎముక అవసరపడొచ్చు.

కంజెనైటల్ డిఫెక్ట్స్

కొంతమందికి పుట్టుకతోనే పుర్రె ఎముక నిర్మాణంలో లోపాలుంటాయి. వీటిని కూడా కృత్రిమ పద్ధతుల్లో సరిచేయాల్సి ఉంటుంది.

వ్యాధుల వల్ల

మెదడులో వచ్చే ట్యూమర్లు విపరీతంగా పెరిగిపోయి పుర్రె ఎముకను పైకి నెడతాయి. దాంతో ఎముక ఎగుడు దిగుడుగా తయారవుతుంది. అలాంటప్పుడు సర్జరీ చేసి ట్యూమర్‌తోపాటు, ఎముకను కూడా తొలగిస్తారు. ఆ ప్రదేశాన్ని కృత్రిమ ఎముకతో భర్తీ చేస్తారు. అలాగే 'సంకెన్ ఫ్లాప్ సిండ్రోమ్' అనే వ్యాధిలో పుర్రె ఎముక మెదడు లోపలికి నొక్కుకుపోతుంది. ఇలాంటప్పుడు పుర్రె ఎముకను యథాస్థానానికి తెచ్చి మెదడుపై ఒత్తిడి తొలగిస్తారు.

మెదడు - ప్రమాదాలు

సాధారణంగా తలకు దెబ్బ తగిలితే బొప్పి కడుతుంది. లేదా గాటు పడి రక్తస్రావమవుతుంది. ఇలాంటప్పుడు ఆ ప్రదేశంలో కాపడం పెట్టుకుని, కట్టు కట్టుకుని నొప్పి, గాయం తగ్గగానే ఆ దెబ్బ గురించి పూర్తిగా మర్చిపోతాం. కానీ దెబ్బ ప్రభావం తలతోపాటు మెదడు మీద కూడా ఉంటుంది. ఆ దెబ్బ వల్ల మెదడుపై ఒత్తిడి పడనంతవరకూ ఏ సమస్యా ఉండదు. ఒకవేళ దెబ్బ తాకిడికి మెదడులో రక్తపుగడ్డలు ఏర్పడితే ఇబ్బందే. రక్తపుగడ్డ ఏర్పడిన ప్రదేశం, పరిమాణాలను బట్టి ఇబ్బంది తీవ్రత ఉంటుంది. కొన్ని సందర్భాల్లో చికిత్స ఆలస్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం.

రక్తపు గడ్డలు: మెదడులో ఏర్పడే రక్తపు గడ్డలు మరీ చిన్నవైతే వాటంతటవే కరిగిపోతాయి. లేదా అవి కరగటానికి ఎక్కువ సమయం పడుతుందనుకుంటే అందుకోసం వైద్యులు మందులు సూచిస్తారు. అలాగే రక్తపు గడ్డ ఏర్పడిన ప్రదేశం, పరిమాణాలను బట్టి తగిన చికిత్సా విధానాన్ని వైద్యులు ఎంచుకుంటారు. ఒకవేళ రక్తపు గడ్డ పరిమాణంలో పెద్దగా ఉండి కరగటానికి ఏడాది పడుతుందనుకుంటే అది కరిగేలోపు మెదడుకు జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. సాధ్యమైనంత త్వరగా సర్జరీ చేసి దాన్ని తొలగించాలి. మెదడు చుట్టూ 'డ్యూరా మ్యాటర్' అనే రక్షణ కవచం ఉంటుంది. దీని వెలుపల ఏర్పడిన రక్తపుగడ్డల వల్ల ప్రమాదం ఉండదు. వీటిని తొలగించటమూ తేలికే! కొన్నిసార్లు డ్యూరా మ్యాటర్ అడుగున పెద్ద రక్తపుగడ్డలు ఏర్పడతాయి. ఇవి మెదడు మీద ఒత్తిడిని కలుగజేస్తాయి. ఇవి ప్రమాదకరం. వీటిని సర్జరీతో వీలైనంత త్వరగా తొలగించాలి. లేదంటే మెదడుకు అధిక నష్టం జరుగుతుంది.

మెదడు అదరటం: తలకు దెబ్బ తగిలినప్పుడు 'దిమ్మ తిరిగినట్టు' ఉంటుంది. ఇది తలకు తగిలే దెబ్బల్లో ఎంతో చిన్నది.

బ్రెయిన్ లాస్: ప్రమాదంలో తలకు దెబ్బ తగిలినప్పుడు మెదడు కమిలిపోతుంది. కొన్ని సందర్భాల్లో ప్రమాదాల వల్ల మెదడులో కొంత భాగం నుజ్జునుజ్జుగా తయారై పనికిరాకుండా పోతుంది. ఇలాంటప్పుడు దెబ్బతిన్న మెదడును సర్జరీతో తొలగించాల్సి ఉంటుంది. అలాగే ప్రమాదాల్లో తలకు దెబ్బ తగిలి పుర్రె ఎముకతోపాటు కొంత మెదడుకు నష్టం జరుగుతూ ఉంటుంది. ఇలాంటప్పుడు కొన్ని సందర్భాల్లో 'న్యూరాన్ ప్లాస్టిసిటీ' వల్ల కోల్పోయిన మెదడు భాగం నిర్వర్తించే బాధ్యతలను పక్కనున్న భాగం తీసుకుంటుంది. ఫలితంగా మెదడు నష్టపోయినా ఆ వ్యక్తి దాదాపుగా అన్ని పనులూ చేయగలుగుతాడు.

కోమా: రక్తపు గడ్డలు లేదా సెరిబ్రల్ ఎడిమా (మెదడు వాపు) వల్ల మెదడు మీద తట్టుకోలేనంత ఒత్తిడి పెరిగి రోగి కోమాలోకి వెళ్లిపోతాడు. ఇలాంటప్పుడు సాధ్యమైనంత త్వరగా సర్జరీ చేసి ఒత్తిడిని కలిగించే అంశాలను చక్కదిద్దాలి.

ఇంట్రా ఆపరేటివ్ ఎమ్ఆర్ఐ

ఇంతకుముందు మెదడును క్షుణ్ణంగా తెలుసుకోవటం కోసం 'యాంజియోగ్రామ్' పరీక్షలోలా రంగు ద్రవాన్ని ఇంజెక్ట్ చేసి పరీక్షించేవారు. ఇదంతా పరోక్ష పద్ధతి. కానీ 1980ల్లో వచ్చిన ఎమ్ఆర్ఐ పరీక్ష వల్ల పని ఎంతో సులువైంది. ఈ పరీక్షతో నేరుగా మెదడునే పరీక్షించే వీలు కలుగుతోంది. ఇక ఇంట్రా ఆపరేటివ్ ఎమ్ఆర్ఐ వల్ల మరింత స్పష్టంగా సర్జరీ చేస్తూనే మెదడు స్థితిని తెలుసుకునే వీలుంటోంది.

ఇంట్రా క్రేనియల్ ప్రెషర్ మానిటర్

మెదడు మీద ఒత్తిడిని తెలుసుకోవడానికి చేసే పరీక్ష 'ఇంట్రా క్రేనియల్ ప్రెషర్ మానిటర్'. ఈ ఒత్తిడి 20 కంటే ఎక్కువగా ఉంటే తప్పనిసరిగా సర్జరీ చేయవలసి ఉంటుంది. అంతకంటే తక్కువగా 10 నుంచి 15 ఉంటే మందులతో చికిత్స చేయవచ్చు.

అత్యాధునిక బ్రెయిన్ సర్జరీలు

మెదడుకు సంబంధించి చేసే సర్జరీల్లో ఆధునిక పద్ధతులెన్నో అందుబాటులోకొచ్చాయి. సర్జరీ సమయంలో మెదడును స్పష్టంగా చూడగలగటంతోపాటు, తక్కువ శ్రమతో, తక్కువ సమయంలోనే ముగించే సర్జరీలు ఇప్పుడు అందుబాటులోకొచ్చాయి. అవేంటంటే...

ఎండోస్కోపిక్ కీ హెూల్ సర్జరీ

మెదడులో ఉండే ట్యూమర్లను తొలగించటానికి ఈ రకమైన సర్జరీనే ఉపయోగిస్తారు. చిన్న రంధ్రం ద్వారా మెదడులోని ట్యూమర్‌ను చేరుకుని దాన్ని బయటికి లాగేయొచ్చు.

ఇంట్రా ఆపరేటివ్ నావిగేషన్ టెక్నాలజీ

చిన్న సైజు ట్యూమర్లను కచ్చితంగా గుర్తించి, పరిసర మెదడు భాగాలు దెబ్బతినకుండా తొలగించాల్సి ఉంటుంది. ఇది కొంచెం క్లిష్టమైన ప్రక్రియ. ఈ రకమైన సర్జరీల్లో 'ఇంట్రా ఆపరేటివ్ నావిగేషన్ టెక్నాలజీ' ఎంతో ఉపయోగపడుతోంది. ఈ టెక్నాలజీ వల్ల స్క్రీన్ మీద చూస్తూ ట్యూమర్లను గుర్తించి తేలికగా తొలగించవచ్చు.

ఇంటరాక్టివ్ ఎపిలెప్సీ సర్జరీ

ఇంతకుముందు మూర్ఛ వ్యాధి ఎక్కువగా కనిపిస్తూ ఉండేది. కానీ ఇప్పుడు మెదడులో దాని మూలాలను గుర్తించగలుగుతున్నారు. సర్జరీ ద్వారా మెదడులో మూర్ఛకు కారణమవుతున్న ప్రదేశాన్ని చేరుకుని చక్కదిద్దటం ద్వారా మూర్ఛ వ్యాధిని పూర్తిగా నయం చేస్తున్నారు. అయితే మూర్ఛ వ్యాధికి సర్జరీ చేసిన తర్వాత జీవితకాలంపాటు క్రమం తప్పకుండా మందులు వాడాల్సి ఉంటుంది.

అవేక్ క్రేనియాటమీ

ట్యూమర్ తొలగించేటప్పుడు మెదడులోని ఆ భాగంతో అనుసంధానమై ఉండే అధీనంలో ఉండే అవయవాల పనితీరు దెబ్బతినకుండా ఉండాలంటే రోగిని మెలకువలోనే ఉంచి సర్జరీ చేయాల్సి ఉంటుంది. ఈ సర్జరీలో ఓపక్క సర్జరీ చేస్తూ మరోపక్క రోగితో మాట్లాడుతూ మెదడులోని ఆ భాగం నియంత్రించే పనులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో తెలుసుకుంటారు.


తలకు దెబ్బ తగిలితే!

తలకు దెబ్బ తగిలిన వెంటనే సాధ్యమైనంత త్వరగా దగ్గర్లోని ఆస్పత్రికి వెళ్లి సిటి స్కాన్ చేయించుకోవాలి. ఈ పరీక్షతో వెంటనే సర్జరీ అవసరమా? లేక మందులతో చికిత్స చేయవచ్చా? అనే విషయాలు వైద్యులకు తెలుస్తాయి. ఒకవేళ సర్జరీ అవసరం అని తెలిస్తే సాధ్యమైనంత త్వరగా న్యూరోసర్జన్‌ని కలిసి సర్జరీ చేయించుకోవాలి.

ఆలస్యం జరిగేకొద్దీ మెదడుకు జరిగే నష్టం పెరిగిపోతూ ఉంటుంది. కొన్ని సందర్భాల్లో పక్షవాతం మొదలుకుని, రోగి కోమాలోకి వెళ్లి ఏకంగా ప్రాణాలే కోల్పోయే ప్రమాదం ఉంటుంది. సిటి స్కాన్‌తోపాటు మెదడుకు జరిగిన నష్టాన్ని తెలుసుకోగలిగే ఇతర ఆధునిక పరీక్షలు అందుబాటులో ఉన్నాయి.




# క్యాలీఫ్లవర్ లుక్.. తెల్లదొరలా దిగిన సంపూ సంపుడే!




హృదయకాలేయం- కొబ్బరిమట్ట లాంటి ఎరోటిక్ కామెడీ చిత్రాలతో టాలీవుడ్ లో సంచలనాలు సృష్టించిన సంపూర్ణేష్ బాబు వరుసగా ఒకదానివెంట ఒకటిగా సినిమాలు చేస్తూనే ఉన్నారు. ఇటీవల క్రైసిస్ లో కొన్ని రిలీజ్ లు ఆలస్యమవుతున్నాయి కానీ ఈపాటికే అతడి నుంచి ఒకట్రెండు సినిమాలు రిలీజ్ కి రావాల్సి ఉంది.బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు ఈసారి మరో ప్రయోగంతో దూసుకొస్తున్నాడు. అతడి గెటప్ అసాధారణంగా ఉంటుందని తాజాగా రిలీజైన ఫస్ట్ లుక్ చెబుతోంది. నేడు సంపూ బర్త్ డే సందర్భంగా కెరీర్ ఐదో సినిమా క్యాలీఫ్లవం లుక్ లాంచ్ అయ్యింది. క్లాలీఫ్లవర్ కే తాతలా దిగాడు అతడు. గుర్రంపై సంపూ దూసుకొస్తున్న ఈ విజువల్ మైండ్ బ్లాక్ చేస్తోంది. గాంధీజీ స్వాతంత్ర్యం తెస్తే.. సర్ అర్థర్ కాటన్ బ్యారేజీ నిర్మిస్తే.. భారతదేశ మహిళల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటడానికి ఇంగ్లండ్ నుంచి దిగాడు ఈ క్యాలీఫ్లవర్!!ఫస్ట్ లుక్ పోస్టర్ లో సంపూర్ణేష్ బాబు తెల్లదొర (ఆంగ్లేయుడి)గా పరిచయమయ్యారు. మొదటి బ్యాంగ్ వీడియోలో భారతీయ మహిళా స్వచ్ఛత గురించి ప్రపంచానికి తెలియజేసేందుకు ఇంగ్లాండ్ నుండి భారతదేశానికి వచ్చే వ్యక్తిగా అతడి అభినివేశం ఆకట్టుకుంది. ఇది పూర్తి కామెడీ ఎంటర్ టైనర్. ఆర్.కె.మలినేని దర్శకత్వం వహిస్తున్నారు. గోపి కిరణ్ ఈ కథను రాయగా.. మధుసూధన క్రియేషన్స్ - రాధాకృష్ణ టాకీస్ బ్యానర్ లలో ఆశా జ్యోతి గోగినేని నిర్మిస్తున్నారు. శ్రీధర్ గూడూరు ఈ చిత్రాన్ని ప్రదర్శిస్తున్నారు.సంపూ సరసన వసంత కథానాయికగా నటిస్తున్నారు. పోసాని కృష్ణ మురళి- పృథ్వీ- నాగ మహేష్- గెటప్ శ్రీను- రోహిణి-కాదంబరి కిరణ్- కల్లు కృష్ణారావు తదితరులు తారాగణం. ప్రజ్వాల్ క్రిష్ సంగీతం అందిస్తుండగా.. ముజీర్ మాలిక్ ఛాయాగ్రహణం అందిస్తున్నారు. ఈ చిత్రం షూట్ ఇటీవల ప్రారంభమైంది.

## పుష్పలో రంగమ్మత్తను మించి..!



అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ పుష్ప లో అనసూయ ఉందా లేదా.. ఉందా లేదా అనే సస్పెన్స్ కు తెర పడింది. అనసూయ పుష్ప సినిమా లో నటించబోతున్నట్లుగా వచ్చిన వార్తలపై చిత్ర యూనిట్ సభ్యులు స్పందించక పోవడంతో ఆమె లేదేమోనని అంతా భావించారు. ఆ విషయం గురించి చర్చ ఆగిపోయిన సమయంలో అనసూయ స్వయంగా పుష్ప క్లాప్ బోర్డును షేర్ చేసి తాను సుకుమార్ సినిమాలో మరోసారి కీలక పాత్రలో కనిపించబోతున్నట్లుగా చెప్పకనే చెప్పింది. అనసూయ ఆ విషయం క్లారిటీ ఇచ్చినప్పటి నుండి ఆమె చేయబోతున్న పాత్ర గురించి మీడియా వర్గాల్లో తెగ చర్చ జరుగుతూనే ఉంది.సుకుమార్ గత చిత్రం రంగస్థలం లో రంగమ్మత్త పాత్ర ఇన్నాళ్లు అయినా కూడా గుర్తుండి పోయింది. రంగమ్మత్త పాత్రలో అనసూయ కనిపించిన తీరు.. ఆమె నటన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అప్పటి నుండి ఇప్పటి వరకు అనసూయ పలు సినిమాల్లో కనిపించింది. కాని ఆ రేంజ్ గుర్తింపు మాత్రం దక్కించుకోలేక పోయింది. రంగమ్మత్త పాత్ర తో అనసూయకు వచ్చిన గుర్తింపును మరపించేలా పుష్ప లో గిరిజన మహిళ పాత్ర ఉంటుందని అంటున్నాను. పాత్ర పేరు కూడా చాలా క్యాచీగా భలే ఉండే అన్నట్లుగా ఉంటుందని యూనిట్ సభ్యులు అంటున్నారు.జబర్దస్త్ యాంకర్ అనసూయ వరుసగా సినిమాలు చేస్తూ ఉన్నా కమర్షియల్ సక్సెస్ లు తెస్తున్నవి మాత్రం అంతంత మాత్రమే. ఇటీవలే ఆహా ద్వారా థ్యాంక్యూ బ్రదర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. నిండు గర్భిణిగా ఆ సినిమాలో అనసూయ కనిపించింది. కాని ప్రేక్షకులు ముఖ్యంగా అనసూయ అభిమానులు మాత్రం సినిమాపై పెదవి విరిచారు. జబర్దస్త్ యాంకర్ రంగమ్మత్తను తాము ఇలా చూడాలని కోరుకోవడం లేదు అంటూ తేల్చి చెప్పారు. థ్యాంక్యూ బ్రదర్ ఫలితం నిరాశ పర్చినా పుష్ప లో రంగమ్మత్తను మించిన పాత్ర చేస్తున్నాను అంటూ అనసూయ సన్నిహితుల వద్ద అంటుందట. ఆగస్టులో పుష్ప ను విడుదల చేయాలని భావిస్తున్నారు. మరి కరోనా విడుదల సాఫీగా అయ్యేలా చేస్తుందా లేదా అనేది చూడాలి.

# స్టార్ కిడ్ సరసన ఛాన్స్ కొట్టేసిన వింక్ బ్యూటీ



సౌత్ ప్రేక్షకులను మాత్రమే కాకుండా నార్త్ ప్రేక్షకులను కూడా తన ముద్దుగన్ను తో పేల్చేసిన వింక్ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్ హీరోయిన్ గా బ్రేక్ కోసం ప్రయత్నాలు చేస్తోంది. మలయాళంలో ఈమె చేసిన మొదటి సినిమా నిరాశ పర్చగా ఇతర భాషల్లో కూడా తీవ్రంగా ప్రయత్నిస్తోంది. టాలీవుడ్ లో ఇప్పటికే ఈమె చెక్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా నిరాశ పర్చగా మరో సినిమా ఇష్క్ తో ప్రేక్షకుల ముందుకు తేజ తో కలిసి వచ్చేందుకు సిద్దం అయ్యింది. కరోనా సెకండ్ వేవ్ వల్ల ఈ వింక్ బ్యూటీ తెలుగు రెండవ సినిమా వాయిదా పడింది. తాజాగా ఈ అమ్మడికి మరో బిగ్ ఛాన్స్ కోలీవుడ్ నుండి దక్కినట్లుగా సమాచారం అందుతోంది.కోలీవుడ్ స్టార్ హీరో చియార్ విక్రమ్ తనయుడు ధృవ్ హీరోగా ఇప్పటికే అర్జున్ రెడ్డి తమిళ వర్షన్ ఆధిత్య వర్మతో ప్రేక్షకులకు పరిచయం అయ్యాడు. ఆధిత్య వర్మ లో ధృవ్ నటన మరియు బాడీ లాంగ్వేజ్ యూత్ ఆడియన్స్ కు బాగా కనెక్ట్ అయ్యింది. దాంతో కోలీవుడ్ లో ధృవ్ కు మంచి ఫాలోయింగ్ క్రియేట్ అయ్యింది. ఆయన తదుపరి సినిమా కోసం విక్రమ్ అభిమానులతో పాటు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే తండ్రితో కలిసి ఒక సినిమాలో నటిస్తున్న ధృవ్ త్వరలో మరో రెండు సినిమాల్లో కూడా నటించబోతున్నట్లుగా తెలుస్తోంది.అందులో ఒక సినిమాకు మురుగదాస్ శిష్యుడు రవికాంత్ దర్శకత్వం వహించబోతున్నాడు. యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా రూపొందబోతున్న ఆ సినిమాలో ధృవ్ మాస్ ఆడియన్స్ కు మరింతగా చేరువ అయ్యేలా ఉంటుందని అంటున్నారు. ఆ సినిమాలో ధృవ్ కు జోడీగా వింక్ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్ ను ఎంపిక చేశారనే వార్తలు వస్తున్నాయి. ఇద్దరికి జోడీ సరిగ్గా సెట్ అవుతుందని ఫొటో షూట్ తర్వాత నిర్ధారణకు వచ్చారు. టెస్ట్ షూట్ కూడా నిర్వహించి త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. మరి వింక్ బ్యూటీకి స్టార్ కిడ్ తో అయినా లక్ కలిసి వచ్చి కమర్షియల్ సక్సెస్ దక్కుతుందేమో చూడాలి.

# గోపిచంద్ సినిమాకు ఓటీటి కష్టాలు




పెద్ద హీరోల సినిమాలకు సాధారణంగా ఓటీటి కష్టాలనేవి ఉండవు. కాస్త రేట్ల దగ్గర బేరసారాలు ఉంటాయంతే. కాని కొన్ని సినిమాలు ఎంత మంచి స్టార్ కాస్టింగ్ ఉన్నా ముందుకు వెళ్లవు. రకరకాల కారణాలు వెనక్కి లాగేస్తూంటాయి. అలాంటి సినిమాల్లో ఒకటి 'ఆరడుగుల బుల్లెట్'. నాలుగేళ్ల క్రితం గోపీచంద్ నయనతార జంటగా సీనియర్ దర్శకుడు బి. గోపాల్ తెరకెక్కించిన ఈ సినిమాఅప్పట్లో విడుదల చేయాలని చాలా ప్రయత్నించినా కూడా కుదర్లేదు. ఈ సినిమా రైట్స్ ని అప్పట్లో నిర్మాత పివిపి 9 కోట్లకు కొనాలని చూసినా కూడా కుదరలేదు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా బుల్లెట్ థియేటర్స్లోకి దిగలేక ఆగిపోయింది. అయితే ఇప్పుడు ఓటీటి మార్కెట్ పుంజుకోవటంతో ఎంతో కొంత కు రేటు ఫిక్స్ చేసుకుని ఓటీటికు ఇచ్చేద్దామని నిర్మాతలు నిర్ణయంచుకున్నారట. అదీ జరగటం లేదు.గత కొంతకాలంగా ఈ చిత్రాన్ని ఓటీటీలో విడుదల చేయాలని నిర్మాత తాండ్ర రమేశ్ ప్రయత్నాలు చేస్తున్నారు. గోపీచంద్ వంటి యాక్షన్ హీరో.. నయనతార లాంటి సూపర్ స్టార్ ఉండటంతో కచ్చితంగా 'ఆరడుగుల బుల్లెట్'కు మంచి రేటు వస్తుందనే ఆశతో ఉన్నారు. అయితే పరిస్దితులు అంతకు తగ్గట్లు లేవు.ఆ మధ్యన ఓ ప్రముఖ ఓటిటి సంస్థ దీనికి 15 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే నాలుగేళ్ల వడ్డీలు కలిపి ఈ సినిమాకు 18 కోట్లక పైగానే బడ్జెట్ దాటిందని ఆ మొత్తం ఇమ్మని అడిగారట. అయితే గోపిచంద్ కు మార్కెట్ లేకపోవటంతో అంత మొత్తం రావడం కష్టమే అని తేల్చి చెప్పారట. సరే అని ముందుకు వెళ్దామన్నా ఓ ట్విస్ట్ పడిందిట. గతంలో ఓ ప్రముఖ టీవీ ఛానెల్ వాళ్లకు ఈ సినిమాను 8 కోట్లకు శాటిలైట్ డిజిటల్ రైట్స్ అమ్మినట్లు సమాచారం. దాంతో వాళ్ల దగ్గర సెటిల్మెంట్ చేసుకుని డిజిటల్ రైట్స్ తీసుకోవాలి. కానీ బయిట మంచి రేటు పలుకుతున్నప్పుడు ఎందుకు ఒప్పుకుంటారు అనేది ప్రశ్న. ఇలా ఆరుడగుల బుల్లెట్ ఎంత ప్రయత్నం చేసినా ఓటీటి వైపు కూడా కదలటం లేదు.

# నా ఫస్టు మూవీ ఎలా ఉంటుందంటే .. దగ్గుబాటి అభిరామ్!



దగ్గుబాటి ఫ్యామిలీ నుంచి హీరోగా ఎంట్రీ ఇచ్చిన వెంకటేశ్ సుదీర్ఘ కాలంగా స్టార్ హీరోగా ఒక వెలుగు వెలుగుతున్నారు. ఇప్పటికీ ఆయన జోష్ తగ్గలేదు .. ఆయన సినిమాలకి వసూళ్లు తగ్గలేదు. అలా ఆయన ఒక వైపున దూసుకుపోతుండగానే రానా రంగంలోకి దిగాడు. విభిన్నమైన పాత్రలతో రానా తన ప్రత్యేకతను చాటుకుంటూ ఉండగానే ఆయన తమ్ముడు అభిరామ్ హీరోగా ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమవుతున్నాడు. సురేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రూపొందుతున్న ఈ సినిమాకి తేజ దర్శకత్వం వహిస్తున్నాడు.తాజా ఇంటర్వ్యూలో అభిరామ్ మాట్లాడుతూ తన గురించిన విషయాలను షేర్ చేసుకున్నాడు. "మొదటి నుంచి కూడా నేను మా తాతగారితో కలిసి షూటింగ్ లొకేషన్స్ కి ఎక్కువగా వెళుతూ ఉండేవాడిని. అలా సినిమాలు .. షూటింగులు చూస్తూ పెరిగాను. దర్శకుడు తేజగారు కనిపించినప్పుడల్లా నేను హీరోను అయితే నా మొదటి సినిమా మీతోనే చేస్తాను అనేవాడిని. ఎందుకంటే ఆయన చాలామంది హీరోలను తెరకి పరిచయం చేశారు. కొత్త హీరోల నుంచి యాక్టింగ్ రాబట్టుకోవడం ఆయనకి బాగా తెలుసు.నా కోసమే ఆయన ఒక కథను రెడీ చేశారు .. ఆ కథ మా నాన్నగారితో పాటు మా అందరికీ నచ్చింది. ఇందులో లవ్ .. యాక్షన్ .. ఎమోషన్ .. కామెడీ .. ఇలా అన్నీ ఉంటాయి. అన్నివర్గాల ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రాసిన కథ. కోవిడ్ కారణంగా ఈ సినిమాకి సంబంధించిన పనులు ఆగిపోయాయి. ఆ తరువాత ఈ సినిమా సెట్స్ పైకి వెళుతుంది. గతంలో నేను కాస్త దూకుడుగా ఉండేవాడిని .. ఇప్పుడు తగ్గించాను. మా తాతగారు కోరుకున్నట్టుగా .. మా నాన్నగారు ఆశించినట్టుగా ముందుకు వెళ్లాలని అనుకుంటున్నాను'' అని చెప్పుకొచ్చాడు.

# చరణ్-శంకర్ ప్రాజెక్ట్ లో మరో పాన్ ఇండియా స్టార్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పాన్ ఇండియా మూవీ ఆర్ ఆర్ ఆర్ లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా రిలీజ్ తర్వాత చరణ్ రేంజు వేరే లెవల్ కి చేరనుంది. రాజమౌళి మగధీరతో 100 కోట్ల క్లబ్ లో చేరిన చరణ్ ఇప్పుడు అదే దర్శకుడితో మినిమంగా ఆర్.ఆర్.ఆర్ తో 500 కోట్ల క్లబ్ స్టార్ అవ్వడం ఖాయమని అంచనా. పరాజయాలు లేని దర్శకుడితో చరణ్ ప్రయత్నం అంచనాల్ని క్రియేట్ చేస్తోంది. ఈ నేపథ్యంలో చరణ్ తదుపరి ప్రాజెక్ట్ విషయంలో కూడా అంతే జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.దేశం గర్వించదగ్గ దర్శకుడు శంకర్ తో చరణ్ ఓ సినిమా చేస్తున్నారు. ఈ వార్త ప్రచారంలోకి వచ్చిన నాటి నుంచే అంచనాలు పీక్స్ కు చేరుకున్నాయి. అదీ జక్కన్న ప్రాజెక్ట్ తర్వాత శంకర్ పేరు తెరపైకి రావడంతో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. శంకర్ చిత్రంలో చరణ్ ఎలా కనిపించనున్నాడు? చరణ్ క్యారెక్టర్ ని శంకర్ ఎలా డిజైన్ చేయబోతున్నాడు? ఎంచుకున్న పాయింట్ ఎలాంటిది? వంటి అంశాలు అభిమానుల్లో ఆసక్తికరంగా మారాయి. ప్రస్తుతం టాలీవుడ్ సహా కోలీవుడ్ మీడియాలో ఇది హాట్ టాపిక్ గా మారింది. ఈ నేపథ్యంలో సినిమా గురించి ఓ ఆసక్తికర అప్డేట్ వెలుగులోకి వచ్చింది.ఇందులో ఓ కీలక పాత్రకు పాన్ ఇండియా స్టార్ సుదీప్ ను తీసుకుంటున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో సైతం సుదీప్ దీనిపై సానుకూలంగా స్పందించడం విశేషం. శంకర్- చరణ్ టీమ్ తో చర్చలు జరుపుతున్నట్లు తెలిపాడు. మరి ఈ చర్చలు గనుక సఫలమైతే శంకర్ -చరణ్ ద్వయానికి సుదీప్ బిగ్ అస్సెట్ అనే చెప్పాలి. తెలుగు- కన్నడ - హిందీ భాషల్లో సుదీప్ క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అతడు టాలీవుడ్ శాండల్వుడ్ లో క్రేజీ స్టార్ గా ఖ్యాతికెక్కాడు. ఇప్పటికే సైరా నరసింహారెడ్డి సినిమాలో మెగాస్టార్ చిరంజీవితో కలిసి నటించిన సంగతి తెలిసిందే. చెర్రీ-శంకర్ మూవీలోనూ అతడి పాత్రకు ప్రాధాన్యత ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# బన్నిపై చరణ్ కి ఎంత ప్రేమో తెలుసా?




పుష్ప చిత్రీకరణ సమయంలో అల్లు అర్జున్ కి కరోనా సోకిన సంగతి తెలిసిందే. కోవిడ్ పాజిటివ్ రాగానే గృహనిర్భంధంలోకి వెళ్లాడు. బన్నికి తేలికపాటి లక్షణాలు కనిపించాయి. చికిత్సతో వేగంగా కోలుకుంటున్నాడు. ఇటీవలే తన ఇంటి టెర్రాస్ పై నుంచి బన్ని అభిమానులనుద్దేశించి చేతులు ఊపుతూ కనిపించాడు. తాను ఆరోగ్యంగా ఉన్నానని సిగ్నల్ ఇచ్చాడు.తాజాగా అల్లు అర్జున్ కోలుకున్నారని తెలియగానే.. రామ్ చరణ్ తనకు హంపర్ .. హృదయపూర్వక నోట్ ని పంపారు. నీవు బాగా కోలుకున్నావని ఆశిస్తున్నాను. సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడు కలుద్దాం. బోలెడంత ప్రేమతో అంటూ రామ్ చరణ్ తన ప్రేమాభిమానాన్ని వ్యక్తపరిచారు.అల్లు అర్జున్ స్వయంగా చరణ్ పంపిన హాంపర్ స్నాప్ ను సోషల్ మీడియాల్లో పోస్ట్ చేసి చాలా ధన్యవాదాలు! స్వీట్ గెస్చర్ అంటూ బన్ని రిప్లయ్ ఇచ్చారు. ఆ ఇద్దరి మధ్యా సోదర ప్రేమ అభిమానుల్లో ఉల్లాసం పెంచుతోంది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB | SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com